ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక



ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 15 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 178 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మోడీ ఇంట్లో కొత్త జీవి

లేగదూడ ఫోటోలను షేర్ చేసి ప్రధాని



## దేశవ్యాప్తంగా భారీ వర్షాలు

-విస్తరిస్తున్న నైరుతి పవనాలు-ఉత్తరాదిలో పలుచోట్ల భారీ వర్షాలు



**న్యూఢిల్లీ,సెప్టెంబర్14(అక్షరం న్యూస్):** దేశంలో నైరుతి రుతుపవనాలు పర్వతాల నుంచి మైదానాల వరకు విస్తరిస్తున్నాయి. ఈ క్రమంలోనే అనేక చోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో నేడు, రేపు కూడా పలు రాష్టాల్లో( భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈశాన్య బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా, పశ్చిమ బెంగాల్, ఒడిశా, జార్ఖండ్, దక్షిణ ఛత్తీస్‌గఢ్‌లోని గంగా తీరాలలో సెప్టెంబర్ 15 వరకు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెదర్ రిపోర్ట్ తెలిపింది. ఇది కాకుండా ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, సిక్కిం, మహారాష్ట్ర, గుజరాత్ అన్ని ఈశాన్య రాష్ట్రాలలో రాబోయే మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు మిజోరాం, త్రిపుర, అసోం, మేఘాలయ, బీహార్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, జార్ఖండ్ ప్రాంతాల్లో సెప్టెంబరు 14, 15 తేదీల్లో చాలా చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. జమ్మూ కశ్మీర్‌లోని కత్రాలోని త్రికూట పర్వతంపై రోజంతా పొగమంచు కారణంగా మా వైష్ణో దేవి వద్దకు హెలికాప్టర్లు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీంతో భక్తులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

## ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్న బీఆర్ఎస్

### కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి పొన్నం
### రాజకీయాలకు అతీతంగా నిమజ్జనం
### అందరూ శాంతియుతంగా పాల్గొనాలని వినతి

**హైదరాబాద్,సెప్టెంబర్14(అక్షరం న్యూస్)** :ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టింది భారాస కాదా అని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్ వాసులను కాంగ్రెస్ ఏనాడూ విమర్శించ లేదన్నారు. ఆంధ్రా ప్రజలను గతంలో కేసీఆర్ దారుణంగా విమర్శించారని ఆరోపించారు. భారాస పని అయిపోయిందని సొంత పార్టీ నేత అరెకపూడి గాంధీ అంటున్నారని చెప్పారు. ప్రాంతీయతను రాజకీయంగా వాడుకునేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. అరెకపూడి గాంధీ, కౌశిక్‌రెడ్డి ఇద్దరూ చేసింది తప్పే. భౌతిక దాడులు మంచివి కాదు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రతిపక్షం



## హైడ్రా ముమ్మాటికీ చట్టబద్ద సంస్థనే

### టాస్క్‌ఫోర్స్ తరహాలో అధికారాలు
### త్వరలోనే ఆర్డినెన్స్ కూడా రాబోతోంది
### కమిషనర్ రంగనాథ్ వెల్లడి



## ఎమ్మెల్యేలు బజారున పడి తన్నుకోవడం దారుణం



**-శాంతిభద్రలకు విఘాతం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తాం**
**-సిఎల్పీని విలీనం చేసుకుని విపక్షం లేకుండా చేసిన ఘనులు**
**-ప్రతిపక్షం అంటే గౌరవం ఉందన్న డిప్యూటి సిఎం భట్టి**
**-మేడారం గ్రామంలో సోలార్ పైలెట్ ప్రాజెక్టుకు ఎంపిక**
**-బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్టుకుంటే మాకేం సబంధం అన్న శ్రీధర్ బాబు**

కరీంనగర్,సెప్టెంబర్14(అక్షరం న్యూస్): బాధ్యతగల ఎమ్మెల్యేలు బజారున పడి తన్నుకోవడం బాధ కలిగించిందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పర్యటన సందర్భంగా.. ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, అరెకపూడి గాంధీ వ్యవహారంపై స్పందించారు. ఎమ్మెల్యేలు రోడ్డెక్కి కొట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం ఏం చేయాలో అది చేస్తుందన్నారు.

## పాలేరు ఎడమ కాల్వ గండ్లను పూడ్చండి

### నాలుగురోజుల్లో పంటలకు నీళ్లు వదలాలి
### అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశాలు



## ప్రొఫెట్ ఫర్ ద వరల్డ్' పుస్తకం ఆవిష్కరించిన రేవంత్

**హైదరాబాద్,సెప్టెంబర్14(అక్షరం న్యూస్)** : అన్ని మతాలు చెప్పింది ఒక్కటేనని, అందరం కలిసిమెలసి శాంతియుతంగా ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. హైదరాబాద్‌లోని ఆరాంఘర్‌లో రచయిత మౌలానా రెహమాన్ రాసిన ' ప్రొఫెట్ ఫర్ ద వరల్డ్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఇది అందరూ చదవాల్సిన పుస్తకమన్నారు.



## వ్యవసాయ శాఖ సలహాదారుగా పోచారం బాధ్యతలు

అభినందించిన మంత్రి పొన్నం తదితరులు



## కాశ్మీర్ భవిష్యత్‌ను నిర్ణయించే ఎన్నికలు

**ఇంతకాలం విదేశీ శక్తులు లక్ష్యంగా చేసుకున్నాయి**
**అప్రకటిత కర్ఫ్యూల కాలం ముగిసింది**
**వారసత్వ రాజకీయాలు కాశ్మీర్‌ను దెబ్బతీసాయి**
**కొత్త నాయకత్వంతోనే కాశ్మీర్ అభివృద్ధి**
**హర్యానాలో హ్యాట్రిక్ విజయం సాధిస్తాం**
**ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ**

**చండీఘడ్/శ్రీనగర్,సెప్టెంబర్14(అక్షరం న్యూస్:** ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారంలోకి దిగారు. కాశ్మీర్, హర్యానా ఎన్నికల్లో ప్రచారం చేపట్టారు. తొలిసారి దోడా జిల్లాలో పర్యటించారు. కాశ్మీర్‌లో శాంతిస్థాపనకు కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ ఎన్నికలు



## భారీ వర్షాలకు దెబ్బతిన్న చెరువులు

### కాల్వలకు గండ్లతో భారీగా నష్టం
### కేంద్రానికి నివేదిక అందించాలన్న ఉత్తమ్



# ఎమ్మెల్యేలు బజారున పడి తన్నుకోవడం దారుణం

ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాన్ని గౌరవించాలని ఉపేక్షించాం. గత భారాస ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది. ప్రతిపక్ష హోదా లేకుండా సీఎల్పీ సీటును సైతం గుంజుకున్నారు. వాళ్ల మాదిరిగా మేము ప్రవర్తించడం లేదు. అసెంబ్లీలో ప్రతిపక్షం గొంతు వినిపించాలని కోరుకుంటున్నాం.
ప్రతిపక్ష నేతలంటే మాకు గౌరవం ఉంది. అసెంబ్లీలో అధికార పార్టీ ఎవరో.. ప్రతిపక్ష పార్టీ ఎవరో స్పీకర్ వెల్లడించారు. శాంతిభద్రతలు కాపాడటం మా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత. భాజపా ఉనికి కోసం రాజకీయ డ్రామాలు ఆడుతోందని భట్టి విక్రమార్క విమర్శించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల అకాంక్షలను..చట్టాలుగా మార్చి పాలన కొనసాగిస్తున్నామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దశాబ్ద కాలంగా పెండింగ్ లో వున్న ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు గ్రామ ప్రజలకు 18 కోట్ల రూపాయలను అందజేశామని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా రుణమాఫీ విషయంలో రాజీపడే ప్రసక్తి లేదన్నారు. రైతులకు ఇన్స్యూరెన్స్ డబ్బులను ప్రభుత్వమే చెల్లిస్తుందన్న భట్టి... 2030 వరకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా 20 వేల మెగవాట్ల విద్యుత్ ఉత్పత్తి దిశగా ముందుకు వెళ్తున్నామన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా రైతులకు ఆదాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పైలట్ ప్రాజెక్టుగా 30 గ్రామాలకు ప్రభుత్వ ఖర్చుతో వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ పవర్ అందించనున్నామన్నారు. మేడారం గ్రామాన్ని సోలార్ పవర్ పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేస్తున్నామని తెలిపారు. దేశంలోనే మొదటిసారిగా 18 వేల కోట్ల రూపాయలను 15 రోజుల్లో రైతుల ఖాతాల్లో వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేదనన్న భట్టి ఎల్లంపల్లి ముంపు గ్రామస్తులకు పెండింగ్ లో ఉన్న 18 కోట్ల రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. ఆదిలాబాదు నుండి ఖమ్మం వరకి పాదయాత్ర చేసానని, మీ అందరి ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రజల ఆశయాలని చట్టాలుగా మార్చి పని చేస్తుంది మా ప్రభుత్వమని, ప్రాజెక్టుల కొసం భూములని ఇచ్చిన వారికి గౌరవం ఇవ్వాలి.అందుకే నిధులు విడుదల చేస్తున్నామన్నారు. రెండు లక్షలు రుణమాఫి చేస్తానని మాట ఇచ్చాం చేసి చూపామని, హామీ ఇవ్వకున్నా 2 లక్షల పైన ఉన్న పంట రుణాలను మాఫీ చేయాలని నిర్ణయించామని, లక్ష రుణమాఫి చేస్తానని మోసం చేసింది నాటి బిఅర్ఎస్ ప్రభుత్వమన్నారు. రుణమాఫీపై బీఅర్ఎస్ మాట్లాడే మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆయన మండిపడ్డారు. రెండు లక్షల పైన ఉన్నవారికి కూడ వెసులుబాటు కల్పించే యత్నం చేస్తున్నామని ఆయన తెలిపారు. అంతేకాకుండా.' ఓడిపోయిన కూడ రోడ్ల మీదకి వచ్చి బిఅర్ఎస్ ఆందోళన చేస్తుంది. పంటలతో పాటుగా పవర్ ఉత్పత్తి ద్వారా రైతుకు ఆదాయం సమకూరే ఏర్పాటు చేస్తాం. మేడారం గ్రామానికి సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేస్తాం. భవిష్యత్తులో విద్యుత్ రంగంలో తెలంగాణని మోడల్ గా తయ్యారు చేస్తాం. పత్తిపాక రిజర్వాయర్ కోసం బడ్జెట్ లో ప్రతిపాదించాము.త్వరలోనే పనులు మొదలు పెడతాం. ' అని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఇద్దరూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్టుకుంటే.. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు సీరియస్ అయ్యారు. ఆ ఇద్దరూ బీఆర్స్ ఎమ్మెల్యేలే.. వారి అంతర్గత విభేధాలతో కొట్టుకున్నారని క్లారిటీ ఇచ్చారు. పత్తిపాక రిజర్వాయర్ ని ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. పనులు మొదలు పెడుతామన్నారు. పత్తపాక రిజర్వాయర్ కి ఈ బ్జడెట్ లో డబ్బులు కెటాయించామన్నారు. అర్ధికమంత్రిగా భట్టి ఈ రాష్ట్రంని బడ్జెట్ పరంగా గాడిలో పెడుతున్నారని అన్నారు. సాంకేతికపరమైన ఇబ్బందులు ఉంటే తప్ప అందరికీ రుణమాఫి అయ్యిందన్నారు. అంతకు ముందు పెద్దపల్లి జిల్లా మంథనిలో సెంటిలియన్ సాఫ్ట్ వేర్ కంపనీని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. మంథని ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పిస్తున్న సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతిభ ఉంటుందన్నారు. చదువుకున్న పిల్లలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనేది మా సంకల్పం అన్నారు. మా మంథని ప్రాంత మేధస్సుకు ప్రపంచ వ్యాప్తంగా పేరుందన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. మంథని లో త్వరలో స్కిల్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు.

# హైడ్రా ముమ్మాటికీ చట్టబద్ధ సంస్థనే

**హైదరాబాద్,సెప్టెంబర్14(అక్షరం న్యూస్)**
:హైడ్రా చట్టబద్ధతపై కొందరు ప్రశ్నిస్తున్నారు.. ఇది చట్టబద్ధమైనదే. జీవో 99 ద్వారా జులై 19న హైడ్రా ఏర్పాటు చేశారని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. కార్యనిర్వాహక తీర్మానం ద్వారానే ఏర్పాటు చేశారు. దీనికి చట్టబద్ధత కల్పిస్తూ అక్టోబర్ నెల లోపు ఆర్డినెన్స్ రానుంది. విశేష అధికారాలు కూడా రాబోతున్నాయి. 6 వారాల తర్వాత అసెంబ్లీలో హైడ్రా బిల్లు వస్తుంది. మున్సిపాలిటీలు, నీటిపారుదల, రెవెన్యూ శాఖలకు సహకారం అందిస్తాం. గ్రేహౌండ్స్, టాస్క్‌ఫోర్స్ తరహాలో హైడ్రా పనిచేస్తుందని రంగనాథ్ తెలిపారు. హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ అక్టోబర్ లోపు ఆర్డినెన్స్ రాబోతుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంచలన విషయాన్ని వెల్లడించారు. చాలా మంది హైడ్రాపై అనేక అనుమానాలు లేవనెత్తున్నారని, కొంతమంది కోర్టులను సైతం ఆశ్రయించారని.. అలాంటి వారికి త్వరలోనే సమాధానం దొరుకుతుందని రంగనాథ్ చెప్పుకొచ్చారు. తెలంగాణ క్యాబినెట్ ఆమోదంతో హైడ్రాకు విశేషాధికారాలు కల్పిస్తూ ఆర్డినెన్స్ రాబోతున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన క్రేడాయ్ సమావేశంలో కమిషనర్ రంగనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ..' తెలంగాణ ప్రభుత్వం జులై 19న జీవో 99 ద్వారా హైడ్రాను ఏర్పాటు చేసింది. హైడ్రాకు చట్టబద్ధత ఉందా, లేదా? అని ఇవాళ కొంతమంది ప్రశ్నిస్తున్నారు. దీనిపై కొంత మంది న్యాయస్థానాలకు సైతం వెళ్లారు. హైడ్రా చట్టబద్ధమైనదే. ఎగ్జిక్యూటివ్ రెజల్యూషన్ ద్వారా దీన్ని ఏర్పాటు చేశారు. ప్లానింగ్ కమిషన్, క్యాబినెట్ సెక్రటేరియెట్, లా కమిషన్, ఏసీబీ, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వంటివి ఎన్నో ఎగ్జిక్యూటివ్ రెజల్యూషన్ ద్వారానే ఏర్పాటయ్యాయి. అక్టోబర్ లోపు హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురాబోతుంది. హైడ్రాను చట్టబద్ధం చేసేందుకు తెలంగాణ సర్కార్ పని చేస్తుంది. త్వరలో క్యాబినెట్ ఆమోదంతో దీనికి విశేషాధికారాలు రానున్నాయి. వాల్టా, మున్సిపల్, జీహెచ్ఎంసీ, నీటిపారుదల చట్టాల్లోని విశేషాధికారాలు సైతం హైడ్రాకు వస్తాయి. ఆరు వారాల తర్వాత తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో హైడ్రా బిల్లు తీసుకురాబోతుంది. మున్సిపాలిటీలు, నీటిపారుదల, రెవెన్యూ శాఖలకు హైడ్రా సహకారంగా ఉంటుంది. గ్రే హౌండ్స్, టాస్క్ ఫోర్స్ తరహాలోనే హైడ్రా పని చేస్తుందని చెప్పారు.

# కాశ్మీర్ భవిష్యత్‌ను నిర్ణయించే ఎన్నికలు

జమ్మూకశ్మీర్ భవిష్యత్తును నిర్ణయించనున్నాయని ప్రధాని మోదీ అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి మన జమ్మూకశ్మీర్‌ను విదేశీ శక్తులు లక్ష్యంగా చేసుకున్నాయని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రధాని మోదీ శనివారం జమ్మూకశ్మీర్ లోని దోడా జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా వారసత్వ రాజకీయాలను వ్యతిరేకించారు. ఆ తరహా పార్టీలు ఈ ప్రాంతంలో అభివృద్ధిని దెబ్బతీశాయని విమర్శించారు. ఇకముందు అప్రకటిత కర్ఫ్యూలు ఉండవని, ఆరోజులు ముగిశాయని చెప్పారు. అలాగే భాజపా కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆ తర్వాత ఈ ప్రాంతాన్ని పరివారవాదులు వంచన చేయడం ప్రారంభించారు. మీరు విశ్వసించిన రాజకీయపార్టీలు మీ పిల్లల భవిష్యత్తును పట్టించుకోలేదు. వారు వారి వారసుల భవిష్యత్తుపైనే దృష్టిసారించారు. జమ్మూకశ్మీర్ యువత ఉగ్రవాదంతో బాధపడింది. ఈ వారసత్వ పార్టీలు మిమ్మల్ని తప్పుదోవ పట్టించి, వేడుక చూశాయి.
2000 సంవత్సరం నుంచి ఇక్కడ పంచాయతీ ఎన్నికలు జరగలేదన్న సంగతి మీకు తెలిసిందే. కొత్త నేతలకు అవకాశం ఇవ్వలేదు. అందుకే కొత్తనాయకత్వాన్ని మీ ముందుకు తీసుకురావాలని ప్రయత్నించాను. తర్వాత వరుసగా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. ప్రజాస్వామ్యాన్ని క్షేత్రస్థాయికి చేర్చడమే ఈ ఎన్నికల అసలు లక్ష్యం. ఈ ప్రాంతంలో అప్రకటిత కర్ఫ్యూలు ఉండేవని మీకు తెలుసు. లాల్‌చౌక్ వద్దకు వెళ్లాలంటే భయపడేవారు. కాంగ్రెస్ హయాంలో కేంద్రంలో హోంమంత్రిగా పనిచేసిన వ్యక్తి కూడా అక్కడకు వెళ్లలేని పరిస్థితి ఉండేది. ఆ రోజులు ముగిశాయి అని మోదీ మాట్లాడారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వెల్లడించారు. పలు హామీలను ప్రకటించారు. ఇదిలా ఉంటే.. కేంద్ర పాలిత ప్రాంతం జమ్మూకశ్మీర్ లో మరో నాలుగు రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు ప్రారంభం కానున్న తరుణంలో.. వరుసగా ఉగ్రదాడులు, ఎన్‌కౌంటర్‌లు చోటుచేసుకోవడం తీవ్ర కలకలం రేపుతోంది. కిష్త్వాడ్, ఉధంపుర్, పూంఛ్, రాజౌరీ జిల్లాల్లో యాంటీ టెర్రర్ ఆపరేషన్లను మరింత పెంచినట్లు భద్రతా బలగాలు వెల్లడించాయి. ఈ ప్రాంతాల్లో వరుసగా రెండోరోజు గాలింపుచర్యలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నాయి. గత 42 ఏళ్లలో భారత ప్రధాని ఈ జిల్లాలో ఎన్నికల ప్రచారానికి వెళ్లడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. జమ్మూకశ్మీర్‌లో సెప్టెంబరు 18న తొలివిడత పోలింగ్ జరగనుంది. చీనాబ్ లోయలోని కిష్త్వాడ్, రాంబన్, దోడాతో పాటు దక్షిణ కశ్మీర్ జిల్లాల్లోని మొత్తం 24 స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఇదిలావుంటే కేంద్రంలో వరుసగా మూడోసారి ప్రజాసేవ చేసేందుకు తనను ఆశీర్వదించిన ప్రజలు హర్యానాలోనూ బీజేపీకి 'హ్యాట్రిక్' విజయాన్ని అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కోరారు. హర్యానా ప్రజల ఉత్సాహాన్ని చూస్తే బీజేపీని తిరిగి గెలిపించాలనే కృతనిశ్చయంతో ఉన్నట్టు చెప్పగలనని అన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కురుక్షేత్రలో జరిగిన ర్యాలీలో మోదీ శనివారంనాడు పాల్గొని ప్రసంగించారు. రైతులు, పేదలు, యువకులు, మహిళలకు లబ్ది చేకూర్చేందుకు కేంద్రం ఇటీవల తీసుకున్న పలు నిర్ణయాలను మోదీ ఈ సందర్భంగా ప్రస్తావించారు. 'లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపై రైతులు, పేదలు, యువకులు, మహిళలకు లబ్ది చేకూర్చేందుకు భారీ నిర్ణయాలు తీసుకుంటామని నేను వాగ్దానం చేశాను. ఇంకా 100 రోజులు కూడా పూర్తికాకుండానే రూ.15 లక్షల కోట్ల పథకాలను మా ప్రభుత్వం ప్రారంభించింది. పేద కుటుంబాలకు 3 లక్షల పక్కా గృహాలకు ఆమోదం తెలిపాం' అని మోదీ తెలిపారు. హర్యానాలో బీజేపీ ప్రభుత్వం పనితీరుతో పొరుగున ఉన్న హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రెస్ సర్కార్‌తో మోదీ పోల్చారు. హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ తప్పుడు వాగ్దానాలు చేసిందన్నారు. ఫలితంగా వేతనాల కోసం ప్రభుత్వ ఉద్యోగులు నిరసలకు దిగుతున్నారని అన్నారు. కాగా, హర్యానాలోని 90 అసెంబ్లీ స్థానాలకు అక్టోబర్ 5న పోలింగ్ జరుగనుంది. అక్టోబర్ 8న ఫలితాలు వెలువడతాయి.

# భారీ వర్షాలకు దెబ్బతిన్న చెరువులు

**హైదరాబాద్,సెప్టెంబర్14(అక్షరం న్యూస్)**
రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న చెరువులు, కాల్వలకు తెలంగాణ నీటిపారుదలశాఖ యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులతోపాటు శాశ్వత పునరుద్ధరణ దిశగా చర్యలు వేగవంతం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 773 చోట్ల కాల్వలు, చెరువులకు గండ్లు పడినట్టు గుర్తించారు. అందులో చిన్న నీటిపారుదల పరిధిలోని చెరువులకు 265 చోట్ల గండ్లు పడగా.. 285 చెరువులు దెబ్బతిన్నాయి. అదే విధంగా భారీ నీటిపారుదలతోపాటు మధ్యతరహా ప్రాజెక్టులకు చెందిన కాల్వలకు 132 చోట్ల గండ్లు పడగా.. 83 చోట్ల దెబ్బతిన్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామ సమీపంలోని పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన వ్టటెం పంప్ హౌస్‌లోకి వరదనీరు చేరింది. ఖమ్మం జిల్లాలోనూ వరద ప్రభావంతో భక్త రామదాసు ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ మునిగిపోయి అందులోని పరికరాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. చెరువులు, కాలువలు, పంప్ హౌజ్‌లు, చెక్ డ్యామ్‌ల పునరుద్ధరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 45వ జీవో ద్వారా నిధులు మంజూరు చేసింది. అంచనాల తయారీ, పరిపాలనా అనుమతులు, ఆర్థిక అనుమతుల్లో ఎక్కడా జాప్యం జరగకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డితో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సంప్రదింపులు జరిపి, నిర్ణీత వ్యవధిలో పునరుద్ధరణ పనులు వేగవంతమయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు నీటిపారుదలశాఖ తెలిపింది. ఖరీఫ్ పంటను కాపాడటంతోపాటు నీటి సరఫరాను కొనసాగించేందుకు చర్యలతోపాటు పూర్తి స్థాయిలో నష్టం అంచనాలను రూపొందించినట్లు వివరించింది. తాత్కాలిక మరమ్మతులకు రూ.75 కోట్లు, శాశ్వత పునరుద్ధరణకు రూ.483 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. ఆ అంచనాలతో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి నివేదిక అందించింది. నీటిపారుదల శాఖ పరిధిలో జరిగిన నష్టానికి సాయం అందించాలని కేంద్రాన్ని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భారీ, మధ్య తరహా 94 ప్రాజెక్ట్‌ల్లో నీటినిల్వలు పూర్తి స్థాయి సామర్థ్యానికి చేరుకున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా తాత్కాలిక మరమ్మతులతో పాటు శాశ్వత పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరగాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

## గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమం.
### - ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాయం.

**భద్రాద్రికొత్తగూడెం, పినపాక, సెప్టెంబర్ 14(అక్షరంన్యూస్):**
ఏడూళ్ళ బయ్యారం గ్రామ పంచాయతీ సెంటర్ లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నవరాత్రుల వేడుకల్లో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు ఘన స్వాగతం పలికారు. గత 45 ఏళ్లుగా గ్రామ పంచాయతీ సెంటర్ లో గణేష్ ఉత్సవాలు జరుగుతున్నాయని, తమ తల్లదండ్రులు 20 ఏళ్ల నిర్వహించిన అనంతరం గణపతి నవ రాత్రుల వేడుకలు నిర్వహించే భాధ్యత తాము తీసుకున్నట్లు గణేశ్ ఉత్సవ కమిటీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వివరించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అత్యంత భక్తశ్రద్ధలతో జరుపుతున్న గణేష్ ఉత్సవ కమిటీని అభినందించారు. అనంతరం మహాగణపతి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. విఙ్ణధిపతి అయిన గణేశుడు ఆది దేవుడు అని, ప్రకృతి విపత్తులు రాకుండా, పాడిపంటలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలు జీవించాలని కోరారు. ఈ సంధర్భంగా ఉత్సవ కమిటీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని ఘనంగా సన్మానించారు. అనంతరం గంద్రాతి సమ్మయ్య - వెంకటరమణ , దంపతులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో ఏడూళ్ళ బయ్యారం సీఐ వీ వెంకటేశ్వర రావు అతిథిగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమానికి సుమారు 1200 మంది హాజరై, అన్న ప్రసాదాన్ని స్వీకరించినట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాజా మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, వుడుముల లక్ష్మీ రెడ్డి, జీ.శ్రీనివాసరెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గంద్రాతి ప్రవీణ్ కుమార్, తోట గంగాధర్, వుడుముల రవీందర్రెడ్డి, గీద వేంకటేశ్వర్లు, కడెం సర్వేశ్, కే శివ, సంపత్, గుండు ప్రకాష్, వంగలపూడి గురు గణేశ్, కొప్పుల జగదీష్ కే సందీప్ రెడ్డి, తదితర సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## గణనాథునికి ప్రత్యేక పూజలు చేసిన మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 14 / అక్షరం న్యూస్ :**
గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మణికొండ మున్సిపాలిటీ చైర్మన్ కస్తూరి నరేందర్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని శివపురికాలనీలో మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్, కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ పురుషోత్తంలతో కలిసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏడాది గణనాథుని ఉత్సవాలను నిర్వహించుకున్న మాదిరిగానే నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ మధ్యన ప్రక్రియను సైతం ప్రశాంతంగా పూర్తి చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్, మాజీ సర్పంచ్ యాలాల నరేష్, రాజేందర్ గౌడ్, సాయిరెడ్డి, దేవేందర్, ప్రవీణ్ కుమార్, రాజ్ నాథ్, శ్రీనివాస్, అశోక్, సుధాకర్ రెడ్డి, లక్ష్మణ్, జనార్ధన్, మధు కాలనీవాసులు పాల్గొన్నారు.



# దేశవ్యాప్తంగా భారీ వర్షాలు

అయినప్పటికీ, బ్యాటరీ కార్, రోప్‌వే సేవలు కొనసాగించారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయానికి సుమారు 18 వేల మంది భక్తులు అమ్మవారిని కొలుస్తూ భవనం వైపు బయలుదేరారు. జ్యోతిర్మఠం-మలారి రహదారిని మూసివేయడంతో 47 మంది వ్యక్తులు మార్గమధ్యంలో చిక్కుకుపోయారు. పార్థదీప్‌లో కొండచరియలు విరిగిపడటంతో బద్రీనాథ్ హైవే శుక్రవారం రోజంతా మూసివేయబడింది. సిమ్లా, సిర్మోర్ జిల్లాల్లో శనివారం వరదలు వచ్చే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం సిమ్లా హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటికే పశ్చిమ హిమాలయ రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాల కారణంగా అనేక చోట్ల కొండచరియలు విరిగిపడటంతో జాతీయ రహదారులతో సహా 400కి పైగా రహదారులపై ట్రాఫిక్ నిలిచిపోయింది. బద్రీనాథ్ హైవే కూడా రోజంతా మూసివేయబడింది. కేదార్‌నాథ్ ఫుట్‌పాత్ రెండో రోజు కూడా తెరవలేదు. హిమాచల్‌లోని రెండు జిల్లాల్లో ఆకస్మిక వరదల ప్రమాదం పెరిగింది. అదే సమయంలో మైదాన రాష్ట్రాల్లో నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. రోడ్లు జలమయమై జనజీవనం తీవ్రంగా ప్రభావితమైంది. ఉత్తరాఖండ్‌లోని కుమావోన్ ప్రాంతంలో వర్షాల కారణంగా పలు ఘటనల్లో ముగ్గురు మహిళలు సహా ఐదుగురు మరణించారు. ఈ మరణాలు లోహాఘాట్, పితోరాఘర్, అల్మోరా, హల్ద్వానీ, సితార్‌గంజ్‌లలో సంభవించాయి. రాష్ట్రంలోని 324 రహదారులు కూడా పర్వతాల నుంచి రాళ్లు, శిథిలాల కారణంగా వివిధ ప్రాంతాల్లో మూసుకు పోయాయి. వీటిలో 185 రోడ్లు కుమావోన్ ప్రాంతంలో ఉన్నాయి. పలు జిల్లాల్లో పాఠశాలలు మూతపడ్డాయి.
కార్బెట్ పార్క్‌లో సఫారీ కూడా నిలిపివేశారు.

# ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్న బీఆర్ఎస్

వ్యవహరిస్తోంది. శాంతి భద్రతల అంశంలో కఠినంగా వ్యవహరిస్తాం. పార్టీ ఫిరాయింపులను మేం ఎక్కడా ప్రోత్సహించలేదు. భారాస గతంలో తెదేపా, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను చేర్చుకుంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు భారాస మంత్రి పదవులు ఇవ్వలేదా? అని పొన్నం ప్రశ్నించారు. ఐక్యతకు హైదరాబాద్ ప్రతీకగా నిలుస్తోందని, ఎక్కడైనా అలజడులు సృష్టిస్తే కఠినంగా వ్యవహరించాలని రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. సోషల్ మీడియా ద్వారా రెచ్చగొట్టే, అపోహలు సృష్టించే వారిని ఉక్కుపాదంతో అణిచి వేయాలని సూచించారు. 17న జరిగే నిమజ్జన వేడుకలు రాజకీయాలకతీతంగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రభుత్వం పటిష్ఠ ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే ఉన్నత అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వహించారు. జంటనగరాల్లో ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకుంటుంది. నిమజ్జనంలో ఎక్కడైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే పోలీస్, రెవెన్యూ శాఖలకు సత్వరమే తెలియజేయాలి. శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తాం. ప్రజలు, ప్రజాప్రతినిధులు పూర్తి సహకారం అందించాలి. 16న నిర్వహించే మిలాద్ ఉన్ నబీ పండుగను ముస్లిం మతపెద్దలు 17న జరుపుకునేలా అంగీకరించారని మంత్రి పొన్నం పేర్కొన్నారు. నిమజ్జన వేడుకలు శాంతియుత వాతావరణంలో నిర్వహిస్తామని, ఇప్పటికే జిల్లాస్థాయిలో అధికారులతో సమావేశాలు నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని కలెక్టర్ అనుదీప్ పేర్కొన్నారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ మాట్లాడుతూ నిమజ్జనం సందర్భంగా పోలీస్ యంత్రాంగాన్ని ఇప్పటికే అప్రమత్తం చేశామన్నారు. ఈ వేడుకల్లో మొత్తం 25 వేల మంది పోలీసులు విధుల్లో పాల్గొంటున్నట్టు తెలిపారు.

## వ్యవసాయ శాఖ సలహాదారుగా పోచారం బాధ్యతలు

**హైదరాబాద్,సెప్టెంబర్14(అక్షరం న్యూస్)**
తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారుగా పోచారం శ్రీనివాసరెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్ ఉద్యానవన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. పోచారం శ్రీనివాసరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.
దేశానికి, రాష్ట్రాని రైతే వెన్నుముక... అలాంటి రైతు కష్టాలను తీర్చేలా ప్రభుత్వం, అధికారులు కృషి చేయాలని పోచారం కోరారు. వ్యవసాయదారుడు దేశానికి అన్నం పెట్టేవాడని, ఆయనను సరిగ్గా చూసుకుంటే దేశ ప్రగతి సుభిక్షంగా ఉంటుందన్నారు. ఆర్థిక పరిస్థితులు సరిగ్గా లేకపోయినా.. రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ, రైతు భరోసా పథకాలు, ప్రాజెక్టులు పూర్తి వంటి వాటికి సీఎం రేవంత్ రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రిగా పని చేసిన అనుభవంతో సలహాలు ఇస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# పాలేరు ఎడమ కాల్వ గండ్లను పూడ్చండి

ఖమ్మం,సెప్టెంబర్14(అక్షరం న్యూస్): జిల్లాలోని పాలేరు ఎడమ కాల్వకు పడిన గండి పనులను 24 గంటలూ కొనసాగేలా చేసి నాలుగురోజుల్లో పంటలకు నీళ్లు వదలాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. పాలేరు నియోజకవర్గంలో శనివారం ఆయన పర్యటించారు. ముందుగా కూసుమంచి మండలం హట్యాతండా వద్ద పాలేరు ఎడమ కాల్వకు గండి పడిన ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 6 వరకు రాష్ట్రంలో కురిసిన అతి భారీ వర్షాలు, వరదలతో దాదాపు 10 వేల 300 కోట్లకు పైగా నష్టం వాటిల్లింది. ఇండ్లు కోల్పోయిన వారికి నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్లను కట్టిస్తాం. వరద సాయం కోసం వారంలోగా ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలుస్తానన్నారు. గండి పూడిక వివరాలు, తాత్కాలికంగా చేపడుతున్న పనులపై ఆరా తీశారు. కాల్వ శాశ్వత పునరుద్ధరణ పనులను కూడా సమాంతరంగా నిర్వహించాలని సూచించారు. గంటల వ్యవధిలో 37 నుండి 38 సెం.మీ. మేర కుంభవృష్టి వర్షం పడింది. ఇండ్లు, పశువులు, పంట పొలాలు, రోడ్లు, బ్రిడ్జి కొట్టుకుపోయి పెద్ద ఎత్తున నష్టపోయాం అన్నారు. వరద సాయం కోసం వారంలో కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలుస్తానని చెప్పారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ. 10 వేలు నష్టపరిహారం అందిస్తాం. ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్ల కింద 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తామన్నారు. అనంతరం కూసుమంచి మండలం మల్లాయిగూడెం, కట్టు కాచారం, తిరుమలాయపాలెం మండలం రావిచెట్టు తండ వద్ద దెబ్బతిన్న రోడ్లు, బ్రిడ్జి, విద్యుత్ స్తంభాలు పరిశీలించి వాటి పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.

# మోడీ ఇంట్లో కొత్త జీవి

న్యూఢిల్లీ,సెప్టెంబర్14: మా ఇంట్లో కొత్త వ్యక్తి వచ్చి చేరిందంటూ ప్రధాని మోదీ వీడియో విడుదల చేశారు. ఢిల్లీలోని లోక్ కల్యాణ్ మార్గ్ లో ప్రధాన మంత్రి అధికారిక నివాసం ఉన్న విషయం తెలిసిందే. తన నివాసంలో ఉన్న ఓ ఆవు చిన్ని లేగ దూడకు జన్మనిచ్చింది ఆ దూడకు మోదీ నామకరణం కూడా చేశారు. దూడ నుదుటిపై కాంతికి చిహ్నంగా ఒక ప్రత్యేకమైన గుర్తు ఉంది. ఈ విశిష్ట లక్షణాన్ని పురస్కరించుకుని దానికి ప్రధాని మోదీ 'దీప్‌జ్యోతి'అని పేరు పెట్టారు. తన నివాసంలో లేగదూడకు శాలువా కప్పి ప్రత్యేక పూజలు కూడా చేశారు. అందుకు సంబంధించిన వీడియోను పోస్టు చేశారు. వీడియోలో ప్రధాని మోదీ.. లేగదూడను ముద్దాడుతూ కనిపించారు. ప్రస్తుతం ఈ వీడియో నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది.

# ప్రొఫెట్ ఫర్ ద వరల్డ్' పుస్తకం ఆవిష్కరించిన రేవంత్

ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ బోర్డు అధ్యక్షుడు మన నగరవాసి అయినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.అశోక్, నేను లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు ఆయన గిరిజనులు మైనార్టీల గురించి మాట్లాడుతుంటే చాలా సంతోషంగా ఉండేది. అసదుద్దీన్ ఓవైసీ కొన్నిసార్లు కాంగ్రెస్‌ను విమర్శించినా సంతోషంగా అనిపించేది. ఎందుకంటే విమర్శించేది నా సోదరుడే కాబట్టి. ప్రస్తుతం లోక్‌సభలో ప్రజల గొంతు వినిపించే వారు తక్కువగా ఉన్నారు. జైపాల్‌రెడ్డి లాంటి నాయకులు ఇప్పుడు లేరు. ఎన్నికల సమయంలోనే అసద్ భాయ్‌తో కొట్లాట. ఆ తర్వాత నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు మంచి చేయడమే మా లక్ష్యం. నగర అభివృద్ధికి కలిసి పని చేయాలి. మూసీ నదిలోకి నగరంలోని చెత్తంతా వస్తోంది. దాని ప్రక్షాళనకు మీ సూచనలు స్వీకరిస్తాం' అని రేవంత్ రెడ్డి అన్నారు.

# భద్రతతో కూడిన ఉత్పతిని సాధించాలి

**- ఆర్.జి-3 జి.ఎం**

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 14 అక్షరం న్యూస్:**
రామగుండం-3 ఏరియాలోని గనులకు సంబంధించి భద్రత,బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా పై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు శనివారం జి.ఎం కార్యాలయం నందు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఓసిపి-1, ఓసిపి -2 ఉపరితల గనుల ఉత్పతి, ఉత్పాదకత, రవాణా, ఓ.బీ(మట్టి వెలికితీత) లక్ష్యాల అంశాల పై చర్చించారు. ఆర్జీ -3 ఏరియా వివిధ విభాగాల పనితీరును విశ్లేషించారు.ఈ సందర్భంగా వివిధ గనుల అధికారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించుటకు, అలాగే నిర్దేశించిన బొగ్గు రవాణా చేయడానికి అనుగుణంగా తమ వంతు కృషి చేస్తూ, లక్ష్యాలను భద్రతతో సాధించాలని, అందుకు కావలసిన చర్యలను చేపట్టాలని అన్నారు. ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి అందరము కలసి కట్టుగా పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించు కోవడానికి తగిన ప్రణాళికలను రూపొందించు కోవాలని అన్నారు. అలాగే ఉపరితల గనులలో వర్షాకాలం తీసుకోవలసిన జాగ్రత్తలను తు.చ తప్పక పాటించాలని సూచించారు.అలాగే కేంద్ర ప్రభుత్వ కోల్ మినిస్ట్రీ వారి ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో సెప్టెంబర్ 16 నుండి 30 వరకు అక్టోబర్ 2 నుండి 31 అక్టోబర్ తేదీ వరకు స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 ను సింగరేణి వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన కార్యక్రమానికి సంభంధించిన విధివిధాలను చేయవలసిన పనులపై సంబధిత అధికారులతో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ లిశ్రీనరేంద్ర సుధాకర రావు సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాకృష్ణ, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర బాబు,ఫైనాన్స్ ఏ.జీ.ఎం పి.శ్రీనివాసులు, ఎస్వోటు జి.ఎం జి.రఘుపతి, డి.జి.ఎం ఐ ఈ



డి కె.చంద్ర శేఖర్, డి.జి.ఎం ఎన్విరాన్మెంట్ పి.రాజారెడ్డి , ఏరియా సేఫ్టీ అధికారి జె.రాజశేఖర్, సి హెచ్ పి డి.జి.ఎం కాశీ విశ్వేశ్వరరావు, ఏరియా సర్వే అధికారి డి.జనార్ధన రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం అధికారులు రాజేంద్ర ప్రసాద్, ఉదయ్ హరిజన్, కె.వి.రామారావు, ఉదయ్ భాస్కర్,నాగరాజు,కల్యాణ్, నాగేశ్వర రావు, దూప్ సింగ్, శ్యామల, షబ్బీరుద్దీన్ తోపాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

## ఏరియా హాస్పిటల్ డివైసిఎంఓ కిరణ్ రాజ్ కుమార్ కు సన్మానం చేసిన గుర్తింపు యూనియన్ ఏఐటీయుసి

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఏరియా హాస్పిటల్ డివైసిఎంఓ కిరణ్ రాజ్ కుమార్ కు ఏసిఎంఓ గా ప్రమోషన్ వచ్చిన సందర్భంగా గుర్తింపు సంఘం ఏఐటీయుసి నాయకులు కిరణ్ రాజ్ కుమార్ కు శాలువా కప్పి పూల బోకె అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఏరియా ఆసుపత్రి నిర్వహణ మరింత మెరుగయ్యేలా చూడాలని కోరారు. బీపీ షుగర్ పేషెంట్లు ఎక్కువసేపు మూడు స్థలాల్లో క్యూ కట్టే పద్ధతిని నివారించాలని ప్రత్యామ్నాయ మార్గం ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, నాయకులు ఎల్ ప్రకాశ్, వై.వి.రావు, కె.స్వామి, కందుకూరి రాజారత్నం, ఆరెల్లి పోషం, జీగురు రవిందర్, ఎం.ఆర్.సి రెడ్డి, మాదన మహేష్, రంగు శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, గండి ప్రసాద్, దొంత సాయన్న, శ్యాంసన్, దాసరి అనిల్, వేముల అశోక్, భాస్కర్ , ఎ.వి.ఎస్. ప్రకాశ్ తదితరులు ఉన్నారు.



## దొడ్డ రామారావు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రేగా.



**భద్రాద్రికొత్తగూడెం,పినపాక, సెప్టెంబర్ 14(అక్షరం న్యూస్ ):**
గోపాలరావు పేట గ్రామానికి చెందిన దొడ్డ రామారావు కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు శనివారం వారి స్వగృహానికి వెళ్లి దొడ్డ రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.వారి కుమారులు దొడ్డ లక్ష్మణకుమార్ , దిలీప్ కుమార్ లని పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డ రామారావు మండలంలో మంచి వ్యాపారవేత్తగా పేరు ప్రఖ్యాతలు పొందారని వారి మరణం తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బుస్సి శ్రీనివాసరావు,కటకం గణేష్, సూర నరసింహారావు, జలగం రాములు, నగేష్,సతీష్,దిలీప్,సతీష్,మల్లేష్ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## నేడు జేఎన్టీయూ కళాశాలలో 57వ ఇంజనీర్స్ డే

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 14 అక్షరం న్యూస్:**
సెంటినరీ కాలనీలోని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీలో ఆదివారం ఇంజనీర్స్ డే నిర్వహిస్తున్నామని ద ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) ఛైర్మెన్,జీఎం(రెస్క్యూ) కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సెక్రటరీ ఎస్టీపీపీ డీజీఎం పైలా అప్పారావు లు తెలిపారు. ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సాయంత్రం 4 గంటలకు 57వ ఇంజనీర్స్ డే-2024 వ సందర్భంగా 164 వ బర్త్ డే భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య టెక్నికల్ సెమినార్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సెమినార్ కు చీఫ్ గెస్ట్ గా ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు, గెస్ట్ ఆఫ్ హనర్ లు గా జీఎం లు డీ.లలిత్ కుమార్(ఆర్జీ-1),కొప్పుల వెంకటేశ్వర్లు(ఏపీఏ),ఎన్.వి.రాజశేఖర్ రావు(ఎస్టీపీపీ), డేబ్బూలల్.బైద్య(ఎక్స్ ప్లోజివ్స్), జేఎన్టీయూ ప్రిన్సిపాల్ డా. చెరుకు శ్రీధర్ రెడ్డి హాజరవుతున్నారని వారు తెలిపారు.ఈ సందర్భంగా జెఎన్టియూ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించమని తెలిపారు.. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తులో ఇంజనీర్లు వచ్చి జయప్రదం చేయాల్సిందిగా వారు కోరారు.

## ఎస్.ఎం.ఎస్ ప్లాంట్‌లో హెూమం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 14 అక్షరం న్యూస్:**
ఆర్జీ-3 డివిజన్ పరిధిఎస్.ఎం.ఎస్ ప్లాంట్ లో శనివారం హెూమం నిర్వహించారు. వినాయక మండపంలో ప్లాంట్ ప్రాజెక్టు ఆఫీసర్ నూక రమేష్ ఆధ్వర్యంలో ఈ హెూమం జరిగింది. ప్లాంట్ సురక్షితంగా ఉండాలని,ఉద్యోగులందరు సుఖ,సంతోషాలతో ఉండాలని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు,ఆర్జీ-2 జీఎం ఎల్.వి.సూర్యనారాయణ, రెస్క్యూ జీఎం కాంరెడ్డి.శ్రీనివాస్ రెడ్డి, ఎక్స్ ప్లోజివ్ జీఎం డీ. బైద్య, మేనేజర్ పి.శర్వానన్, వర్గీస్ కాంట్రాక్టర్ వేముల శ్రీనివాస రావు పాల్గొన్నారు.

## శాంతియుతంగా చేస్తున్న బంద్ ను అడ్డుకోవడం హేయమైన చర్య

**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 14 అక్షరం న్యూస్**
పెద్దపెల్లి పట్టణంలో పిల్లల వైద్యుడు కొక్కుల రాజేష్ పై జరిగిన హత్యాయత్నం నిరసనగా హిందూ ఐక్యవేదిక పెద్దపెల్లి ఆధ్వర్యంలో పెద్దపెల్లి పట్టణ బంద్ కి పిలుపునివ్వగా పోలీసులు హిందూ ఐక్యవేదిక నాయకులని ముందస్తుగా అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది హిందూ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ శాంతియుతంగా నిర్వహించదలచిన బందును అడ్డుకొని మమ్మల్ని అక్రమంగా అరెస్టు చేయడం పోలీసుల హేయమైన ఈ చర్యను తీవ్రంగా ఖండించడం జరిగింది అలాగే డాక్టర్ పై హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడిని అలాగే హత్యయత్నంతో పాటు ఆసుపత్రి ధ్వంసంకి పాల్పడిన అతనిని అతనికి సహకరించిన సుమారు వందమంది పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేయడం జరిగింది నీ బందుకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు హిందువులం అందరూ ఏకంగా కలిసి ముందుకు కొనసాగాలని తెలపడం జరిగింది అరెస్ట్ అయిన వారిలో పలువురు హిందూ ఐక్యవేదిక నాయకులు శిలారపు పర్వతాలు పోల్సాని సంపత్ రావు కావేటి రాజగోపాల్ రాజ%శీ% మహంత కృష్ణ ఎర్రోళ్ల శ్రీకాంత్ ఉయ్యానకార్ సాయికుమార్ ఈర్ల శంకర్ బూతగడ్డ రాజ్ కుమార్ గుడ్ల సతీష్ గాడాసి సతీష్ పెర్క సాగర్ ఆవుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# విద్యుత్ రంగంలో దేశానికే తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**
**-2030 నాటి విద్యుత్ డిమాండ్ ను అంచనా వేస్తూ గ్రీన్ ఎనర్జీ సాధన దిశగా కృషి**
**-పైలెట్ గ్రామాలను ఎంపిక చేసి పూర్తి స్థాయిలో రైతుల మోటార్లకు సోలార్ పంపు సెట్ల ఏర్పాటు**
**-టెయిల్ ఎండ్ ప్రాంతాల సాగునీటి పరిష్కారానికి పత్తిపాక రిజర్వాయర్ నిర్మిస్తాం**
**-ఎల్లంపల్లి భూ నిర్వాసతులకు 18 కోట్ల పరిహారం అందజేత**
**-ధర్మారం మండలంలో పర్యటించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి**




**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్-14 అక్షరం న్యూస్**

విద్యుత్ రంగంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణను తీర్చి దిద్దుతామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

శనివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ధర్మారం మండలంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష లతో పాటు విస్తృతంగా పర్యటించారు.

జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ నంది మేడారం హెలిప్యాడ్ వద్ద ఘనంగా స్వాగతం పలికారు.

మేడారం వద్ద 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, కట్కెనపల్లి గ్రామంలోని 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ధర్మారం, వెల్గటూరు, గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు.

అనంతరం మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో లిఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలి మాట్లాడుతూ, గత పాలకులు సృష్టించిన అపోహలను పటాపంచలు చేస్తూ రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు.

2030 నాటికి ఉండే విద్యుత్ డిమాండ్ ను అంచనా వేస్తూ దాని సాధన దిశగా గ్రీన్ పవర్, సోలార్ పవర్, ఫ్లోటింగ్ సోలార్, పంప్ స్టోరేజ్ ఎనర్జీ మొదలగు రంగాలలో దాదాపు 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

లిపైలట్ ప్రాజెక్టు కింద కొన్ని గ్రామాలను ఎంపిక చేసి, ఆ గ్రామాలలోని రైతుల మోటార్లకు పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వ ఖర్చుతో సోలార్ పంపు సెట్లను ఏర్పాటు చేయబోతున్నామని ఉప ముఖ్యమంత్రి ప్రకటించారు.లి రైతులకు పంటలతో పాటు విద్యుత్తు తో కూడా ఆదాయం సమకూరే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ విప్ అభ్యర్థన మేరకు మేడారం గ్రామంలో పూర్తి స్థాయిలో రైతులకు సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు .

రాష్ట్రంలోనే కొన్ని ఆదర్శ గ్రామాలను ఎంపిక చేసుకుని ప్రతి ఇంటికి సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. లిపవర్ అంశంలో దేశానికి తెలంగాణను మోడల్ గా తీర్చిదిద్దుతామని అన్నారు.లి ప్రజల భావోద్వేగాలను అర్థం చేసుకొని రామగుండంలో సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిందని, త్వరలోనే ఈ ప్రాజెక్టుకు భూమి పూజ నిర్వహిస్తామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

ధర్మారంలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 2 నూతన సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని అన్నారు. దశాబ్ది కాలం పైగా పెండింగ్ లో ఉన్న ఎల్లంపల్లి నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం పరిష్కారం చూపించడం సంతోషంగా ఉందని అన్నారు

ప్రాజెక్టుల నిర్మాణానికి భూములు ఇచ్చిన భూ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పించిందని, రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ ఉన్న భూసేకరణ నిధులను చెల్లించడానికి ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ కింద అతి తక్కువ సమయంలో 18 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేసామని అన్నారు.

రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల వరకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. పంటల బీమా పథకం క్రింద రైతుల పక్షాన ప్రీమియం ప్రజా ప్రభుత్వమే చెల్లిస్తుందని అన్నారు.

పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి బడ్జెట్ లో నిధులు కేటాయించామని , సర్వే పనులు పూర్తి చేసిన తరువాత నిర్మాణ పనులు ప్రారంభిస్తామని అన్నారు. పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు సైతం త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. మండల వాగు ఎల్లంపల్లి లిఫ్ట్ సంబంధించి సబ్ స్టేషన్ నిర్మిస్తే వేల ఎకరాల నీరు పారుతుందని అందిన ప్రతిపాదనల మేరకు సబ్ స్టేషన్ ను వెంటనే మంజూరు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.

మన రాష్ట్ర సీఎం, పరిశ్రమల శాఖ మంత్రి అమెరికా, కొరియా దేశాలలో పర్యటించి దాదాపు 36 వేల కోట్ల పెట్టుబడుల ఎంఓయూ కుదుర్చుకోవడం జరిగిందని, దీనివల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గంలో 25 ఎకరాల స్థలంలో సమీకృత గురుకుల భవన నిర్మాణాన్ని త్వరలో మంజూరు చేస్తామని అన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న లిరాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబులి మాట్లాడుతూ 10 సంవత్సరాల పాటు పెండింగ్ లో ఉన్న ఎల్లంపల్లి నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం మంత్రుల వెంబడి తిరిగి 18 కోట్లు సాధించడంలో ప్రభుత్వ విప్ కృషి ప్రశంసనీయమని మంత్రి తెలిపారు.

టేయిల్ ఎండ్ ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు పత్తిపాక రిజర్వాయర్ ఏర్పాటు ద్వారా మంథని పెద్దపెల్లి ,రామగుండం, ధర్మపురి నియోజకవర్గాలు సాగునీరు స్థిరీకరణ అవుతుందనే ఉద్దేశంతో సాగునీటి మంత్రి గారికి ప్రతిపాదనలు సమర్పించి, ప్రస్తుత బడ్జెట్ కేటాయింపుల్లో నిధులు కేటాయించామని, సర్వే పనులు పూర్తి చేసిన తర్వాత ప్రతిపాదనలు రూపొందిస్తామని మంత్రి తెలిపారు.

గడిచిన 9 నెలల కాలంలో ఒక్కటి తర్వాత ఒక్కటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజు ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షల పెంపు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రూపాయల రుణమాఫీ ప్రక్రియ చేస్తున్నామని, సాంకేతిక పరమైన ఇబ్బందుల వల్ల కొంతమంది రైతులకు రుణమాఫీ కాకపోతే వాటిని పరిష్కరించి, అర్హులైన రైతులందరికీ రుణమాఫీ పథకం అమలు చేస్తామని అన్నారు.

ఎల్లంపల్లి భూ నిర్వాసితుల సమస్యల సంబంధించి 18 సంవత్సరాలు నిండిన వారికి పరిహారం అందించే అంశంలో ఆర్డిఓ, కలెక్టర్ గారిచే నివేదిక తప్పించుకొని చర్యలు తీసుకుంటామని అన్నారు. 800 మెగావాట్ల నూతన విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి మంజూరు చేసామని అన్నారు.

లిలిప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్లి మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీ మేరకు ఎల్లంపల్లి భూ నిర్వాసతుల సమస్య పరిష్కారం దిశగా చేగ్యాం గ్రామంలో 126 ఇండ్లు కోల్పోయిన బాధిత కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం 18 కోట్ల రూపాయలను మంజూరు చేసిందని అన్నారు. పెండింగ్ భూ నిర్వాసితుల సమస్య ప్రతిపాదనలు కలెక్టర్ ద్వారా తెప్పించుకొని మరో 7 కోట్ల నిధులను కూడా మంజూరు చేయాలని ప్రభుత్వ విప్ కోరారు.

ధర్మారం మండలంలో ఐటిఐ లేదా పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయాలని ప్రభుత్వ విప్ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా బొమ్మిరెడ్డిపల్లి గ్రామం దగ్గర కొత్తపల్లి కాల్వ పెండింగ్ పనులు మరో 7 కోట్ల రూపాయలు మంజూరు చేస్తే పూర్తవుతాయని , దీని వల్ల దాదాపు 10 వేల రైతులకు ప్రయోజనం చేకూరుతుందని, వారి ఆయకట్టు స్థిరీకరణ చెందుతుందని, ఈ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ ఉపముఖ్యమంత్రిని కోరారు.
ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్, ఆర్డిఓలు బి.గంగయ్య, వి.హనుమా నాయక్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో అప్రెంటిషిప్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 14 అక్షరం న్యూస్:**
ఐటిఐ శిక్షణ పొందిన యువతి యువకులు సింగరేణిలోని 11 ఏరియాలలో అప్రెంటిస్ చేసేందుకు సింగరేణి ఉద్యోగుల పిల్లలు,మాజీ ఉద్యోగుల పిల్లలు, ప్రాజెక్ట్ ప్రభావిత,పునరావాస గ్రామాల యువతి యువకుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.
2024-25 సంవత్సరానికి వివిధ ట్రేడ్ ల ఐటిఐ( ఎన్.సి.వి.టి) అభ్యర్థులకు మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ (ఎం.ఎస్.డి.ఈ) రీజినల్ డైరెక్టర్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్,ఎంటర్ ప్రెన్యూర్ షిప్ (ఎం.ఎస్.డి.ఈ) హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు సింగరేణి సంస్థలో నేషనల్ అప్రెంటిషిప్ ప్రమోషన్ స్కీమ్ (ఎన్.ఏ.పి.ఎస్) వెబ్ పోర్టర్లో ముందుగా అభ్యర్థులు తమ వివరాలను పొందుపరచవలనని తెలిపారు. అప్రెంటిషిప్ శిక్షణ పొందేందుకు ఆసక్తి ఉన్న అర్హులైన అభ్యర్థులు ప్రభుత్వ వెబ్ పోర్టల్ లో (www.apprenticeshipin-dia.org) లో తమ పేర్లను నమోదు చేసుకున్న తరువాత మాత్రమే కంపెనీ వెబ్ పోర్టల్( ఏరియా హాస్పిటల్ డివైసిఎంఓ కిరణ్ రాజ్ కుమార్ కు సన్మానం చేసిన గుర్తింపు యూనియన్ ఏఐటీయుసి



జ్యోతి నగర్ సెప్టెంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఏరియా హాస్పిటల్ డివైసిఎంఓ కిరణ్ రాజ్ కుమార్ కు ఏసిఎంఓ గా ప్రమోషన్ వచ్చిన సందర్భంగా గుర్తింపు సంఘం ఏఐటీయుసి నాయకులు కిరణ్ రాజ్ కుమార్ కు శాలువా కప్పి పూల బోకె అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఏరియా ఆసుపత్రి నిర్వహణ మరింత మెరుగయ్యేలా చూడాలని కోరారు. బీపీ షుగర్ పేషెంట్లు ఎక్కువసేపు మూడు స్థలాల్లో క్యూ కట్టే

# రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తిస్తున్న మావోయిస్టులకు మద్దతు ప్రకటిస్తున్న వారి పై నిరసన వ్యక్తం చేస్తున్న ఆదివాసి మహిళా కార్యకర్తలు....

**భద్రాద్రికొత్తగూడెం,పినపాక, కరక గూడెం,సెప్టెంబర్ 14(అక్షరంన్యూస్):**
దళిత ఆదివాసీ సంఘం కార్యకర్తలు శనివారం ఉదయం 11 గంటలకు కరక గూడెం వెళ్తున్న సిఎల్సి కార్యకర్తలను అడ్డుకుని వినతిపత్రం ఇచ్చారు. ఇటీవల కరకగూడెం అటవీప్రాంతంలో జరిగిన కాల్పుల్లో మావోయిస్టులు ఎలా చనిపోయారో తెలుసుకునేందుకు సీపీఐ మావోయిస్టు పార్టీకి మద్దతుగా "ఫాక్ట్ ఫైండింగ్ కమిటీ" ని ఏర్పాటు చేయడంతో బీకే పోలీసులు వారిని ప్రశ్నించేందుకు తాత్కాలికంగా ఆపారు. ఈ కాల్పుల్లో ఇద్దరు పోలీసు కమాండోలు కూడా తీవ్రంగా గాయపడ్డారు. సిఎల్సి, మావోయిస్టు అనుకూల ఫ్రంట్ నాయకులు దళిత సంఘాల మహిళలు వేసిన ప్రశ్నలకు మౌనంగా ఉండిపోయారు. ఇటీవల దళిత మహిళా అయిన "నీల్సో" ను అత్యంత క్రూరంగా చంపివేయడం జరిగినది. ఈ "నీల్సో" హత్య గురించి ప్రజా సంఘాల నాయకులు ఇంతవరకు ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఇన్ఫార్మర్ పేరుతో మావోయిస్టులు ఇతర అగ్రవర్ణాల వారిని ఏ హాని చేయకుండా వదిలిపెట్టి, దళిత మహిళా అయిన "నీల్సో" ని మాత్రం కిరాతకంగా హత్య చేసారు. దళిత మహిళా కార్యకర్తలు పౌర హక్కుల కమిటీ పద్ధతిని మరియు వారు రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తిస్తున్న మావోయిస్టులకు మద్దతు ఇవ్వడం పై నిరసన వ్యక్తం చేసారు. దీనిపై ఏమి సమాదనం చెప్పలేక ప్రజా సంఘాల నాయకులు వెనుదిరిగిపోయారు. భద్రాద్రి కొత్తగూడెం లో దళిత ఆదివాసీ సంఘం ఉదయం 11 గంటలకు కరకగూడెం వెళ్తున్న సిఎల్సి కార్యకర్తలను అడ్డుకుని వినతిపత్రం ఇచ్చారు. ఇటీవల కరకగూడెం అటవీప్రాంతంలో జరిగిన కాల్పుల్లో మావోయిస్టులు ఎలా చనిపోయారో తెలుసుకునేందుకు సీపీఐ మావోయిస్టు పార్టీకి మద్దతుగా "ఫాక్ట్ ఫైండింగ్ కమిటీ" ని ఏర్పాటు చేయడంతో బీకే పోలీసులు వారిని ప్రశ్నించేందుకు తాత్కాలికంగా ఆపారు. ఈ కాల్పుల్లో ఇద్దరు పోలీసు కమాండోలు కూడా తీవ్రంగా గాయపడ్డారు. సిఎల్సి, మావోయిస్టు అనుకూల ఫ్రంట్ నాయకులు దళిత సంఘాల మహిళలు వేసిన ప్రశ్నలకు మౌనంగా ఉండిపోయారు. ఇటీవల దళిత మహిళా అయిన "నీల్సో" ను అత్యంత క్రూరంగా చంపివేయడం జరిగినది. ఈ "నీల్సో" హత్య గురించి ప్రజా సంఘాల నాయకులు ఇంతవరకు ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఇన్ఫార్మర్ పేరుతో



మావోయిస్టులు ఇతర అగ్రవర్ణాల వారిని ఏ హాని చేయకుండా వదిలిపెట్టి, దళిత మహిళా అయిన "నీల్సో" ని మాత్రం కిరాతకంగా హత్య చేసారు.
దళిత మహిళా కార్యకర్తలు పౌర హక్కుల కమిటీ పద్ధతిని మరియు వారు రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తిస్తున్న మావోయిస్టులకు మద్దతు ఇవ్వడం పై నిరసన వ్యక్తం చేసారు. దీనిపై ఏమి సమాదనం చెప్పలేక ప్రజా సంఘాల నాయకులు వెనుదిరిగిపోయారు.

## విద్యార్థులతో అసభ్యకరంగా ప్రవర్తించిన ఇద్దరు ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలి

**– యు ఎస్ ఎఫ్ ఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రామగల్ల సురేష్**



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 14 అక్షరం న్యూస్:**
మండలంలోని తారుపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థినిలను వేధించిన ఇద్దరు ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని యు ఎస్ ఎఫ్ ఐపెద్దపల్లి జిల్లా కార్యదర్శి రామగల్ల సురేష్ డిమాండ్ చేశారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పవలసిన ఉపాధ్యాయులే కామంతో కళ్ళు మూసుకపోయి విద్యార్థినిలతో అసభ్యకరంగా ప్రవర్తించడం వలనసమాజం తలదించుకునే విధంగా ఉందని అన్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లావ్యాప్తంగా విద్యార్థి సంఘల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

## మెదక్ జిల్లా ఎస్పీని సన్మానించిన మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్..




**మెదక్, బ్యూరో, నర్సాపూర్, సెప్టెంబర్, 14( అక్షరం న్యూస్):**
మెదక్ జిల్లా నర్సాపూర్ పోలీస్ స్టేషన్ లో మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి వచ్చిన సందర్భంగా విషయం తెలుసుకున్న నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిఎస్పీ వెంకట్ రెడ్డి ఎస్ ఐ లింగం సిబ్బంది కౌన్సిలర్ రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సలహాదారుడిగా బాధ్యతలు చేపట్టిన పోచారం శ్రీనివాస్ రెడ్డి



**మద్నూర్ /సెప్టెంబర్ 14 (అక్షరం న్యూస్ – కామారెడ్డి )**
రాష్ట్ర వ్యవసాయా శాఖ సలహాదారుడిగా బాన్సువాడ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు చేపట్టడం జరిగింది. శనివారం రోజున హైదరాబాద్ లోని నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ రాష్ట్ర ఉద్యాన శాఖ భవనంలో తన కార్యాలయం లో బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యే లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పోచారం శ్రీనివాస్ రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోచారం శ్రీనివాస్ రెడ్డి కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ సలహా దారుడు మాజీ మంత్రి షబ్బీర్ అలీ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్, జహిరాబాద్ ఎంపీ సురేష్ షేట్కార్, ఉమ్మడి జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, ఏజాజ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ...

**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 14 (అక్షరంన్యూస్)**
మున్నేరు వరద ప్రవాహంతో సర్వం కోల్పోయిన విద్యార్థులకు కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, రాక్ వెల్ ఇంటర్నేషనల్ స్కూల్ హైదరాబాద్ సహకారంతో జలగం నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా దుస్తువులు,నోటు పుస్తకాలు ,స్టేషనరీ వస్తువులను కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కొల్లి కల్పన చౌదరీ నేతృత్వం లో రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ ఛార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, టీ జి ఓ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరై పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ముందుకు సాగాలని వారు కోరారు. వరదలు ఇతర ఏ కారణాలచే విద్యార్థుల చదువులు ఆగకూడదని సంకల్పంతో కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మారుమూల గిరిజన ప్రాంతలతో సహా స్వచ్ఛందంగా నిరుపేదలకు, విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తమ సంస్థ సహకారం ఉంటుందని తెలిపారు.




## ఘనంగా కుంకుమ పూజ, దీపారాధన మహోత్సవం



**కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 14 (అక్షరం న్యూస్)**
గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామంలో సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమార్చన పూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.పూజా కార్యక్రమంలో స్థానిక మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథుడికి పూజలు నిర్వహించారు.భక్తులు ఉదయం కుంకుమ పూజ సాయంత్రం స్వామి వారి ముందు దీపారాధన చేసి భక్తిని చాటుకున్నారు.స్వస్తిక్, గణనాథుని ఆకారంలో దీపాలను వెలిగించారు. అనంతరం గణనాథుడికి నైవేద్యాలు సమర్పించారు.ఈ సందర్భంగా సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శనివారం ఎనిమిదవ రోజున మహిళలచే సౌభాగ్యం కొరకై అందరు బాగుండాలని పాడి పంటలతో పిల్ల పాపలతో సుఖంగా సంక్షేమంగా ఉండాలని ఆ పరమాత్ముడి కృప లభించాలని అందరి చేత సామూహికంగా గణపతి యొక్క ఆరాధన తో పాటు మహిళలచే లలిత సహస్రనామాలతో కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు.అనంతరం సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు మహా అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## పోచారం శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 14 / అక్షరం న్యూస్ :**
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారునిగా బాన్సువాడ నియోజకవర్గం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి నియమితులు కావడం సంతోషంగా ఉందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శనివారం నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ లోని రాష్ట్ర ఉద్యాన శాఖ భవనంలోని తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ సలహాదారునిగా పోచారం శ్రీనివాస్ రెడ్డి తనదైన ముద్ర వేస్తారని ఆకాంక్షించారు. ఈ మేరకు పోచారం శ్రీనివాస్ రెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎర్రకుంట చెరువు సుందరీకరణకు చొరవ చూపాలని ఎమ్మెల్యేను కోరిన డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 14 / అక్షరం న్యూస్ :**
బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ ఎర్రకుంట కట్టను సుందరీకరించేందుకు సహకరించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ ను కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం స్థానిక ప్రజలతో కలసి ఆయన ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా కట్టపై ఉన్న డబ్బాలు, షట్టర్లు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ మేరకు శాంతినగర్ కాలనీ ఫేస్ వన్, ఫేస్ టు, ఫేస్ త్రి, ఫేస్ ఫోర్, లక్ష్మీ నగర్ కాలనీ, భాగ్యనగర్ కాలనీ, యాదయ్య నగర్ కాలనీల అధ్యక్షులు, కాలనీ వాసులతో ఆయన ఎమ్మెల్యేను కలిసి సమస్యలను వివరించినట్లు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు డిప్యూటీ మేయర్ వివరించారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు ఇంచార్జ్ టింకు రెడ్డి తదితరులు ఉన్నారు.

## కామ్రేడ్ సీతారాం ఏచూరి గారికి విప్లవ జోహార్లు

**– సిఐటియు గండిపేట్ మండల కన్వీనర్ డప్పు ప్రవీణ్ కుమార్**

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 14 / అక్షరం న్యూస్ : సీతారాం ఏచూరి ఉన్నత కుటుంబంలో పుట్టి పేదల కోసం బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని సిఐటియు మండల కన్వీనర్ డప్పు ప్రవీణ్ కుమార్ అన్నారు. గండిపేట్ మండల కేంద్రంలో నార్సింగి మున్సిపాలిటీ నార్సింగ్ చౌరస్తాలో మున్సిపల్ నాయకులు ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్, సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు యోధుడు సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరికి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ యూనియన్ నాయకులు పురుషోత్తం చారి, మున్సిపల్ వర్కర్ నాయకుడు జనార్దన్ రెడ్డి, వీరేశం, అశోక్ కార్మికులు పాల్గొన్నారు.



## గణనాథునికి ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ అర్చన జయప్రకాష్





**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 14 / అక్షరం న్యూస్ :**
గణనాధుని నవరాత్రులను పురస్కరించుకొని శివరాంపల్లి శ్యామల నగర్ లో హనుమాన్ టెంపుల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథునికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ హాజరై ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు కే గణేష్ కుమార్, అరుణ్ కుమార్, విక్రాంత్, విపుల్, రజనీకాంత్, వినయ్, అనిల్ కుమార్, సోమారపు చందు, తరుణ్, వాసు తరుణ్, బంటి, చైతన్య రావు, బాలమురళి తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్లపల్లి సంతోష్ అనుచరులుపై చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలి..

**యూత్ కాంగ్రెస్ నాయకులు డిమాండ్**




**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 14 (అక్షరంన్యూస్)**
యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో డిప్యూటీ సీఎం భట్టి సతీమణి మల్లు నందిని ఒకే వర్గానికి ఓట్లు వేయిస్తున్నారని అసత్య ప్రచారం చేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు ఎడ్లపల్లి సంతోష్ అనుచరులు పై చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని యూత్ కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ....ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో గత 30 రోజులు గా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ ఎన్నికలలో ఖమ్మం జిల్లా నుండి వేజెండ్ల సాయికుమార్ తో నియోజకవర్గ స్థాయిలో పోటీ చేస్తున్నాం మా పానెల్ కి డిప్యూటీ సీఎం మల్లు బట్టి సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని సపోర్టు చేస్తున్నట్లు సోషల్ మీడియాలో ప్రత్యర్థి వర్గీయులు ప్రచారం చేస్తున్నారు. మా ప్యానల్ కు మల్లు నందిని ఎటువంటి సపోర్టు చేయటం లేదు అయినప్పటికీ జిల్లా యూత్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నఎడ్లపల్లి సంతోష్ టీం సభ్యులు మల్లు నందిని పై సోషల్ మీడియాలో సాక్షాధారాలు లేకపోయినా దుష్ప్రచారం చేస్తున్నారు అలాగే మా జిల్లా యూత్ కాంగ్రెస్ అభ్యర్థి వేజెండ్ల సాయికుమార్ పై సోషల్ మీడియాలో వాళ్ళ ప్రతిష్టను భంగం కలిగిస్తున్నారు సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వైరా పోలీస్ స్టేషన్ లో యూత్ కాంగ్రెస్ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమలో వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అభ్యర్థి ఇజ్జగాని సత్యం (నిప్పు ) మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట రామిరెడ్డి, టౌన్ నాయకులు పల్లపు కొండలు, బండారు నాగరాజు, పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి పెద్దచెరువును సందర్శించినజిల్లా ఎస్పీ: సింధు శర్మ



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 14/అక్షరం న్యూస్:**
ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ని వినాయక నిమజ్జనంజరిగే పెద్ద చెరువు ను కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధుశర్మ శని వారంసందర్శించారు.నిమజ్జనానికిసంబం ధించి తీసుకున్న అన్ని ఏర్పాట్లను చుట్టూ రక్షణ చర్యలను ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు కలవకుండా తీసుకున్న జాగ్రత్తలను ఆమె పరిశీలించారు.ఈసందర్భంగామాట్లా డుతూ నిమజ్జనం సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్అంతరా యం ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసు కోవాలని సంబంధిత అధికారులకు ఆదేశిం చారు.చెరువు పూర్తిగా నీటితోనిండి ఉన్నం దున చిన్నపిల్లలు నీటిలో దిగకుండాజాగ్రత్త లు తీసుకోవాలనిఅధికారులకు సూచించా రు.నిమజ్జనం సమయంలో భక్తులకు ప్రజ లకు ఇబ్బందులు కలగకుండా ఎలాంటి ప్ర మాదాలు అవాంఛనీయ సంఘటనలను చోటు చేసుకోకుండా పటిష్టమైనబందోబస్తు ఏర్పాట్లను చేస్తున్నట్లు వివరించారు.ఈ కా ర్యక్రమంలో ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివాసు లు సీఐ రవీంద్ర నాయక్ ఎస్సై మహేష్ పో లీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ హిల్స్ కాలనీలో గణనాథునికి ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ పద్మావతి యాదవ్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 14 / అక్షరం న్యూస్ : గణనాథుడు అందరినీ చల్లగా చూడాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏడవ డివిజన్ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ ఆకాంక్షించారు. శనివారం కార్పొరేషన్ పరిధిలోని పద్మశ్రీ హిల్స్లో ఏర్పాటుచేసిన మహాగణపతిని కార్పొరేటర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. గణనాథుని నిమజ్జన వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.



## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఏఈ శ్రీను నాయక్

**నల్గొండ /అడవిదేవులపల్లి/ సెప్టెంబర్ 14 /అక్షరం టౌన్ న్యూస్**
నేడు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ ఎల్ శ్రీను నాయక్ తెలిపారు.ఆదివారం మధ్యాహ్నం 01 గంటల నుండి సాయంత్రం 05 గంటల వరకు అడవిదేవులపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని సత్రశాల ఫీడర్ కొరకు బె ఎక్స్టెన్షన్ వర్క్ ఉన్నందున విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది.అడవిదేవులపల్లి సబ్ స్టేషన్ పరిధిలోగల బె ఎక్స్టెన్షన్ అడవిదేవులపల్లి, ఉల్సాయపాలెం,ముది మాణిక్యం, గొనియా తండా,చాంప్లా తండా, వస్త్రం తండా,జీలకర్ర కుంట తండా,హోము తండా,తాటి చెట్టు తండా,వీర్లపాలెం గ్రామాలకు సప్లై నిలిపివేయబడును.కాబట్టి ఇట్టి అంతరాయమునకు పై గ్రామాల పరిధిలో ఉన్న విద్యుత్ గృహ, వాణిజ్య వినియోగదారులు రైతులు విద్యుత్ సిబ్బందికి అధికారులకు సహకరించగలరని మనవి.

## అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ సీతారాములు



**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 14 (అక్షరంన్యూస్)**
వైరా మున్సిపాలిటీ పరిధిలో గల 14 వార్డు పాత తండా నందు గల శ్రీ సేవాలాల్ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహానదాన కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బాణోత్ వాలి, బాణోత్ బద్రు, బాణోత్ కృష్ణ, బాణోత్ వీరన్న, హనుమాన్ నాయక్, వీరన్న ,కార్తీక్, బాణోత్ సైదులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి ఖబర్దార్...

### కాంగ్రెస్ జోలికి వస్తే తడాఖా చూపిస్తాం..

### పరికపల్లి శ్రీనివాస్



**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 14 (అక్షరంన్యూస్)**
రాష్ట్రంలో ప్రాంతీయ విభేదాలు సృష్టించి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్న కౌశిక్ రెడ్డి జాగ్రత్తగా ఉండాలని మరోసారి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే తగిన మూల్యం చెల్లించుగాక తప్పదని ఖబర్దార్ అంటూ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. కొనిజర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... శాసన సభ్యుడిగా ఎన్నికై హుందాగా వ్యవహారించాల్సింది పోయి ఏడాది కాకుండానే రాష్ట్రంలో రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్న కౌశిక్ రెడ్డి అవగాహన లేమితో మాట్లాడుతున్నాడని అన్నారు. సీనియర్ ఎమ్మెల్యేగా ఉన్న హరీష్ రావు పిచ్చికుక్కలాగా వ్యవహరిస్తున్న కౌశిక్ రెడ్డిని మందలించాల్సింది పోయి ఆయనతో పాటు లా అండ్ ఆర్డర్ దెబ్బతినేలా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్

### పట్టణ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే పరిశీలన



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
: ఈనెల 16న జరగనున్న సామూహిక వినాయక నిమజ్జనం సందర్భంగా ఏర్పాట్లను రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పరిశీలించారు. ప్రధానంగా గోదావరిఖని పట్టణ చౌరస్తా పరిసరాలను శనివారం రాత్రి ఎమ్మెల్యే పర్యవేక్షించారు. వివిధ కాలనీల నుండి వినాయక విగ్రహాలు శోభ యాత్ర గా బయలుదేరి పట్టణంలోని చౌరస్తా మీదుగా గోదావరి నది బ్రిడ్జి వద్దకు చేరుకుంటాయి. వంతెన నుండి గోదావరి నదిలో నిమజ్జనం చేయనున్నారు. అయితే దీనికి సంబంధించి పట్టణ చౌరస్తాలో లైటింగ్, వినాయక విగ్రహాలను తరలించినప్పుడు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు. విద్యుత్ తీగలు తగలకుండా జాగ్రత్తలు, స్థలం, రహదారిని పరిశీలించారు. చౌరస్తాకు చేరుకున్న వినాయకులకు స్వాగతం పలికి వెంటనే గోదావరి నదికి పంపించాలని సంబంధిత అధికారులకు సూచించారు. 16న సాయంత్రం లోగా విగ్రహాలను నిమజ్జనం చేయాలని వినాయక మండపాల నిర్వాహకులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఎదురుగా పోలీసు బందోబస్తు తో పాటు సమస్యాత్మక ప్రాంతాలలో సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం జరుపుకొని, సహకరించాలన్నారు. నిమజ్జనానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి స్వామి బొంతల రాజేష్ ప్రకాష్ బాలరాజు పాత పెల్లి ఎల్లయ్య. సుదర్శన్ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు .

## అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్యవాదులు, బుద్ధి జీవులు ప్రజాసంఘాల నాయకులు ఖండించాలి

### తెలంగాణ రైతు సమస్యలు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న

**జ్యోతి నగర్ ,, సెప్టెంబర్ 14: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
తెలంగాణ రాష్ట్ర పౌరహక్కుల నేతలను పోలీసులు శనివారం తెల్లవారుజామున అరెస్టు చేయడం దారుణమని ప్రజాస్వామ్యానికి రక్షణ లేదని తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడం మండలంలోని, రఘునాధపాలెం గ్రామంలోని తిరుమల దొనెలగుట్ట ప్రాంతంలో ఈనెల 5వ తేదీన పోలీసులకు, మావోయిస్టులకు ఎదురుకాల్పులు జరిగిన ఘటనపై తెలంగాణ రాష్ట్ర పౌర హక్కుల నేతలు పదకొండు మంది నిజా నిర్ధారణకు కాల్పుల ప్రాంతానికి వెళ్తున్నారని, సమాచారం అందుకున్న పోలీసులు అశ్వాపురం, మణుగూరు ప్రాంతాల్లో బస్సులో ప్రయాణిస్తున్న వారిని దింపి అరెస్టు చేశారు. పౌర హక్కుల నేతలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం అని అన్నారు. భావప్రకటన స్వేచ్ఛకు ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పిన ప్రభుత్వం, ఎన్ కౌంటర్ వాస్తవాలు తెలుసుకునేందుకు వెళ్తుంటే అక్రమంగా పోలీసులు నిర్బంధించడం దారుణమన్నారు. అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్యవాదులు, బుద్ధి జీవులు ప్రజాసంఘాల నాయకులు ఖండించాలని సూచించారు

## 108 రకాల ప్రసాదాలతో గణనాధునికి ప్రత్యేక పూజలు




**జ్యోతి నగర్ సెప్టెంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
ఎన్టిపిసి పెర్మనెంట్ టౌన్షిప్ లోని షాపింగ్ సెంటర్ వద్ద పూజ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక మండపం వద్ద శనివారం రాత్రి మహిళలు 108 రకాల ప్రసాదాలతో నైవేద్యం చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒక్కొక్క మహిళ ఒక్కోరకం ప్రసాదంతో ఈ పూజల్లో పాల్గొన్నారు. నిత్యం రకరకాల పద్ధతుల్లో జరుగుతున్న ఈ పూజలు మహిళలందరూ హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ గోపాలరావు వెంకట్ రెడ్డి శ్రీనివాస్ సాగర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడికి కుంకుమ పూజ... ప్రత్యేక అర్చనలు మహా అన్న ప్రసాద వితరణ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/ (అక్షరం న్యూస్ ) సెప్టెంబర్ 14:**
వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి రకరకాల నైవేద్యలతో స్వామివారికి భక్తులు సమర్పిస్తున్నారు శనివారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని వివిధ వాడల్లో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు,మసీదు రోడ్ మల్కాపురం మానస అన్వేష్ గౌడ్ నేపథ్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మహాన్నదాన కార్యక్రమం చేపట్టారు అదేవిధంగా గౌడ వీధిలో పద్మ మెడికల్ షాప్ యజమాని కరీంకోండ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో గణేశుడికి ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి బొల్లం అజయ్ మణికంఠ పాల్గొని మాట్లాడుతూ గణేశుడి ఆశీర్వాదంతో ప్రజలందరూ బాగుండాలని ఆయన అన్నారు గణేశుడు నవరాత్రి ఉత్సవాలు యువకులు ఉత్సవంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ భాషమియా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్లరవి గౌడ్... తాజా మాజీ ఎంపీటీసీ పేర్ని ఉషా రవి దంపతులు.... స్థానిక యూత్ నాయకులు రంగు రాజు గౌడ్... కోళ్ల రాజు గౌడ్... హరీష్ గౌడ్... కోళ్ల కిరణ్, కోళ్ల సాయికుమార్ గౌడ,రంగు శోభన్ గౌడ్,పద్మశాలి సంఘం నాయకులు కరిమికొండభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీని కలిసిన పీసీసీ అధ్యక్షుడు

**మద్నూర్ /సెప్టెంబర్ 14 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**
రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సలహా దారుడు మాజీ మంత్రి షబ్బీర్ అలీ ని కాంగ్రెస్ పార్టీ నూతన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ (ఎమ్మెల్సీ ) మర్యాద పూర్వకంగా కలువడం జరిగింది. హైదరాబాద్ లోని షబ్బీర్ అలీ ఉండే నివాసనికి వెళ్లి కలుసుకోవడం జరిగింది. ఇంటికి వచ్చిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు మాజీ మంత్రి షబ్బీర్ అలీ , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు ఇల్యాస్ (షబ్బీర్ అలీ )కుమారుడు స్వాగతం పలికి శాలువా పుష్పగుచ్చం అందించి మహేష్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ సలహా దారుడు షబ్బీర్ అలీ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు అందరు కలిసి మెలిసి రాష్ట్ర ప్రజలకు వారు కోరుకునే పాలన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. హైకమాండ్ ఆదేశాలు అనుసరంగా బిసి వర్గానికి చెందిన వారికి పీసీసీ అధ్యక్ష్యునిగ నియమించి రాష్ట్రంలో బిసి కులస్థులకు పెద్ద పీఠ వేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలను అమలు చేసి ప్రజలకు లబ్ధిచేకూర్చడం జరుగుతుందని తెలిపారు. సెప్టెంబర్ 17 నుండి ప్రజా పాలన కార్యక్రమాలు చేపట్టి నూతన రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు అర్హులైన వారికి అందించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విద్య, వైద్యం పై ప్రత్యక దృష్టి పెట్టి ప్రజలకు సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుండి పీసీసీ అధ్యక్ష్యుడిగా మహేష్ కుమార్ గౌడ్ నియమించడం తో ఉమ్మడి జిల్లా అభివృద్ధి కి తమ వంతు సహాకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు.



## ఎండీ కంచరపు రాంబాబు ను కలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నేత సైదులు నాయక్, గ్రామ నాయకులు ...



### రామాలయ నిర్మాణానికి నా వంతు సహకరిస్తా..కంచవరపు రాంబాబు

**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 14 (అక్షరంన్యూస్)**
శ్రీ జె విలాసిని డెవలపర్ కన్స్ట్రక్షన్ ఎండీ కంచరపు రాంబాబు ను మర్యాదపూర్వకంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సైదులు నాయక్ గ్రామ నాయకులు కలిశారు. కొనిజర్ల మండల పరిధిలోని ఉప్పల్ చెలక గ్రామంలోని రామాలయం నిర్మాణం కొరకు శ్రీ జె విలాసిని డెవలపర్ కన్స్ట్రక్షన్ డైరెక్టర్లు జరుపుల విజయేందర్ జరుపుల సునీల్, దేవుల ఆధ్వర్యంలో కంచపు రాంబాబు ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, శాలవుతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామాలయం ని సందర్శించి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బానోతు భరత్, గూగులోతు బాలు, గూగులోతు చందు, బానోతు రవీందర్, గూగులోతు పూల్ సింగ్, మాలోతు నందు, బానోతు శివ, తదితరులు ఉన్నారు.

## సీతారామ చంద్రస్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలి... జరుపుల విజయేందర్

### సీతారాముల ఆలయానికి నిర్మాణానికి 10000 రూ, వితరణ..

**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 14 (అక్షరంన్యూస్)**
సీతారాముల ఆశీస్సులు అందరికీ ఉండాలని సుఖసంతోషాలతో జీవనం కొనసాగించాలని శ్రీ జె విలాసిని కన్స్ట్రక్షన్ డైరెక్టర్ జరుపుల విజయేందర్ అన్నారు. కొనిజర్ల మండల పరిధిలోని ఉప్పల్ చెలక గ్రామంలోని రామాలయం నిర్మాణం కొరకు శ్రీ జె విలాసిని డెవలపర్ కన్స్ట్రక్షన్ డైరెక్టర్ జరుపుల విజయేందర్ సహకారంతో పదివేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బాదా వత్ సైదులు నాయక్ సమక్షంలో వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీరాముని కరుణ కటాక్షాలు అన్ని వర్గాల ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలని పాడి పంటలతో ప్రజలు సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బానోతు భరత్, గుగులోతు బాలు, గుగులోతు చందు, బానోతు రవీందర్, గుగులోతు ఫుల్ సింగ్, మాలోతు నందు, బానోతు శివ, తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలం వద్ద గోదావరి నదిలో గణేష్ నిమజ్జనోత్సవానికి పకడ్బందీ చర్యలు

**జిల్లా వ్యాప్తంగా 1537 గణేష్ విగ్రహాల ఏర్పాటు...**
**ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేదం...**
**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు..**







**భద్రాద్రికొత్తగూడెం జిల్లా/సెప్టెంబర్14/అక్షరంన్యూస్ :**
గణేశ్ నవరాత్రులు ముగించుకొని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి సౌకర్యాలు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం తెలియజేసారు. నిమజ్జనం జరిగే ప్రదేశాలను జిల్లా ఎస్పీ సందర్శించారు. నిమజ్జన సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారి సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు,ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలు, నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేయనున్నామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు. ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసు వారి సూచనలను పాటించాలని కోరారు.చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో, శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో మొత్తం 1537 విగ్రహాలతో పాటు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి కూడా ఎక్కువ మొత్తంలో భద్రాచలానికి నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

# వరదలతో ప్రాణనష్టం జరగకుండా జిల్లా కలెక్టర్, ఎస్పీ తీసుకున్న చర్యలు భేష్

**జిల్లా అధికార యంత్రాంగం స్పందించినతీరు అభినందనీయం**
**ఇదే స్ఫూర్తితో ప్రజలకు మరింత సేవలు అందించాలి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**





**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ సెప్టెంబర్.14/ అక్షరం న్యూస్:**
ఇటీవల జిల్లాలో కురిసిన వర్షాలకు ఆస్థి, ప్రాణ నష్టం జరగకుండా జిల్లా అధికార యంత్రం స్పందించినతీరు అభినందనీయమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం అయన మీడియాతో మాట్లాడుతూ గతవారంలో కురిసిన వర్షాలకు ద్వంసమైన ప్రధాన, అంతర్గత రోడ్లు, కల్వర్టులు, చెరువులు యుద్ధప్రాతిపదికన పునరుద్దరించడంలో, మండల స్థాయి అధికారులను, వివిధ శాఖల జిల్లా అధికారులను అప్రమత్తం చేయడంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సఫలమయ్యారని, కొద్దిరోజుల్లోనే పరిస్థితిని యధాస్థితికి తీసుకురావడంలో కృషి చేశారన్నారు. పాల్వంచ మండలం దంతెలబోరు గ్రామం రెండుసార్లు ముంపుకుగురై గ్రామీణ ప్రజలు జలదిగ్బంధంలో చిక్కున్న పరిస్థితిలో జిల్లా కలెక్టర్ జితేష్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేయడం, సమన్వయంతో అధికార యంత్రాంగం పనిచేయడంవల్లే నష్టాన్ని నివారించగలిగామని పేర్కొన్నారు. భారీ వర్షాలు, వరదల వల్ల ఇబ్బంది కలగకుండా జిల్లా కలెక్టర్, ఎస్పీ తీసుకున్న జాగ్రత్తలు ప్రజలకు మేలు చేశాయని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో తమ సేవలను కొనసాగించాలని కూనంనేని ఆకాంక్షించారు.

# భారత సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శం

**- పండుగ ఉత్సవాలు ఐక్యమత్యానికి వేదికగా నిలవాలి...**
**- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**
**- గణేష్ మండపాలను సందర్శించి శుభాకాంక్షలు తెలిపిన నేతలు...**









**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం /సెప్టెంబర్14/అక్షరం న్యూస్ :**
భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తు న్నాయని, ఇది భారత పౌరులుగా మనం గర్వంచదగ్గ విషయమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటీల ఆహ్వానం మేరకు శనివారం పట్టణ, పరిసర ప్రాంతాల్లోని మండపాలు సందర్శించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పండుగలు, ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యత పెంచేందుకు, సోదరభావాన్ని పెంపొందించేందుకు వేదికలుగా నిలుస్తున్నాయన్నారు. కులమతాలకతీతంగా అన్ని పండుగలు కలిసిమెలిసి జరుపుకోవడం మన ప్రాంతంలోనే కాకుండా యావత్ దేశంలో జరుపుకోవడం ఐక్యతకు నిదర్శనమన్నారు. గణేష్ ఉత్సవ కమిటీలు ఉత్సవాలను ఘనంగా నిర్వహించడమేకాకుండా పేదలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టడం, అందరికి ఏకతాటిపైకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ ఆనవాయితీని భవిష్యత్తులో మరింత ఉత్సహంగా నిర్వహించాలని సూచించారు. మండపాలవద్ద పారిశుద్ధ్య సమస్య, విద్యుత్ సమస్య తలెత్తకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఉత్సవ కమిటీల భాద్యులు కూనంనేనిని, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషాను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు దుర్గరాశి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళి, గెద్దాడు నగేష్, పోలమూరి శ్రీనివాస్, రాంజి, కంచర్ల జమలయ్య, భూక్య శ్రీనివాస్, సుగుణ, పిడుగు శ్రీనివాస్, నేరెల్ల సమైక్య, లగడపాటి రమేష్, పి.సత్యనారాయణచారి, బోయిన విజయ్ కుమార్, యూసుఫ్, ధర్మరాజు, దాసరి శ్రీనివాస్, నేరెళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజసం ఉట్టిపడే... రాజభాష హిందీ....!

**విక్కుర్తి లక్ష్మీనారాయణ, గోపా జిల్లా ప్రధానకార్యదర్శి.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, సెప్టెంబర్ - 14 (అక్షరం న్యూస్):**
హిందీ భాష దినోత్సవం సందర్భంగా శాత్రాజుపల్లి ఉన్నత పాఠశాలలో గ్రేడ్ వన్ హిందీ పండితుడిగా పనిచేస్తున్న తీగల సత్యనారాయణ గౌడ్ ను హిందీ భాషకు చేస్తున్న సేవలను దృష్టిలో ఉంచుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా మరియు వేములవాడ మండల గౌడ అఫీషియల్స్అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా )ఆధ్వర్యంలో తిప్పాపురం రేణుకా మాత ఆలయం దగ్గర గౌడ కుల బాంధవుల సమక్షం లో ఘనంగా సన్మానించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా గోపా ప్రధాన కార్యదర్శి విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "రాజసం ఉట్టిపడే రాజభాష హిందీ భాష అని, హిందీ భాష దినోత్సవం ను ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14న జరుపుకుంటున్నామని, భారత జాతీయోద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి, ఏకతాటిపై నడిపేందుకు హిందీ భాష ఆనాడు దోహద పడినందున గాంధీజీ స్ఫూర్తితో 1949 సెప్టెంబర్ 14న ,రాజ్యాంగంలోని 351 వ, అధికరణం 8వ, షెడ్యూల్ లో హిందీని కేంద్ర ప్రభుత్వ అధికారభాష ( రాజభాష)గా గుర్తిస్తూ పొందుపరిచారని, అప్పటినుంచి ప్రతిఏటా ఈ రోజున హిందీ భాషా దినోత్సవం జరుపుకుంటున్నామని, అధికార భాష హిందీ దేవనగరిక లిపి నుంచి రూపొందించబడిందని ,ఈ భాష ఇండో యూరోపియన్ భాష సంతతికి సంబంధించిన ఇండో - ఆర్యన్ శాఖకు చెందినదని, హిందీ భాష చాలావరకు సంస్కృతం నుంచి గ్రహించబడినదని,అయితే కాలక్రమంలో ఉత్తర భారతదేశంలోని ముస్లింల ప్రభావం వల్ల పర్షియన్ ,అరబిక్, టర్కిష్ పదాలు హిందీలో చేరి ఉర్దూ భాష ఆవిర్భవించిందని, శుద్ధ హిందీ (ప్యూర్ హిందీ) భాషను రేడియోలలో ,టి.వి.వార్తలలో వినవచ్చునని, ప్రస్తుతం చలామణిలో ఉన్న హిందీ భాష చాలా వరకు సులభతరం చేయబడిందని, ప్రపంచంలోని చాలా దేశాలలో హిందీ భాష మాట్లాడుతారని, మారిషస్ , ట్రినిడాడ్ ,అమెరికా, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ వంటి చాలా దేశాలలో ఇప్పటికీ హిందీ ముఖ్య భాషగా ఉందని, అయితే మనలో చాలామందికి తెలియని విషయం ఏమిటంటే ప్రపంచంలోని ఎక్కువగా మాట్లాడే భాషలలో హిందీ భాష రెండవది కావడం అని ,ఇది మనం అందరం గర్వించదగిన విషయమని, మన జాతిపిత మహాత్మా గాంధీ గారు కూడా దేశంలో ఐక్యతను తీసుకురావడానికి హిందీ భాషనే వాడేవారని, హిందీ భాష ను"లాంగ్వేజ్ ఆఫ్ యూనిటీ" అనేవారని, రాజసం ఉట్టిపడే భాష హిందీ అని . అంత గొప్ప భాష హిందీ అని , అందుకే అన్నారు మేరా భారత్ మహాన్ అని, అందుకే హిందీ నేర్చుకుంటే ప్రపంచంలోని ఎక్కడికి వెళ్లినా భాష సమస్య లేకుండా జీవించవచ్చునని " పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గోపా మండల అధ్యక్షుడు దూలం సంపత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కైరి లింగయ్య మరియు నాగుల శ్రీనివాస్ నాగుల సంపత్ మిద్దె వినీత్ గౌడ్ ,బైరగోని చిరంజీవి , రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కడియంను కలిసిన ఖిలాషాపురం నాయకులు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) సెప్టెంబర్ 14 :**
మండలంలోని ఖిలాషాపురం గ్రామానికి చెందిన కొంతమంది రైతులంతా కలిసి మాజీ జడ్పీటీసీ మారుజోడు రాంబాబు ఆధ్వర్యంలో శనివారం హన్మకొండలోని ఎమ్మెల్యే కడియం శ్రీహరి క్యాంప్ కార్యాలయంలో కడియంను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఖిలాషాపురం రైతులు కడియంతో మాట్లా డుతూ ఇటీవల కురిసిన వర్షాలకు ఖిలాషాపురం నుండి జాఫర్ గూడెం వెళ్లే దారి గుంతలమ యంగా మారి అధ్వానంగా తయారైంది,దింతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని తెలియజేయడం జరిగింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆర్ అండ్ బి డిఈ కి ఫోన్ చేసి వెంటనే రోడ్డు మరమ్మతులు పనులు చేపట్టాలని ఆదేశించడం జరిగింది.అదేవిదంగా శాశ్వత పరిష్కారం కొరకు ఎస్టిమేషన్ వేయమని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం రఘునాథపల్లి, లింగాల ఘనపూర్ మండలాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె రమేష్, ఖిలాషాపురం మాజీ సర్పంచ్ అల్లిబిల్లి నర్సయ్య,బక్క యాదగిరి,బక్క మల్లేష్,ఉమ్మా గోని రాజు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా వెంటనే వైద్యులను సంప్రదించాలి -ఆరో వార్డులో వైద్య శిబిరాన్ని ప్రారంభించిన చైర్పర్సన్: కాపు సీతాలక్ష్మి**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ సెప్టెంబర్.14/ అక్షరం న్యూస్**
ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి సూచించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ ఆరో వార్డు కౌన్సిలర్, చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి తన వార్డ్ లో సీజన్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యల్లో భాగంగా రామవరం యుపిహెచ్ సి డాక్టర్ ఈ.రాము, మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పాల్గొని మెడికల్ క్యాంపును ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ముందస్తు చర్యల్లో భాగంగా వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఆరో వార్డు రామవరం లో పరిశుభ్రత పాటించడం జరుగుతుందని ,వార్డు ప్రజలకు ఎటువంటి అనారోగ్యాలు రాకుండా ముందస్తు చర్యల్లో భాగంగానే ఈ హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగిందని, ప్రతి ఒక్కరు మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోని ఆరోగ్యాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ హెల్త్ క్యాంపులో బిపి, షుగర్, డెంగ్యూ, మలేరియా టెస్టులు రాపిడ్ కిట్టు ద్వారా పరీక్షలు చేసి రిపోర్టు ఆధారంగా తగిన మందులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. డాక్టర్ రాము మాట్లాడుతూ రామవరం చుట్టుపక్కల ప్రజలకు ఎటువంటి ఒళ్ళు నొప్పులు అనారోగ్యంగా అనిపించిన వెంటనే ఆశ వర్కర్లను సంప్రదించాలని, వారి సూచనలతో యుపి హెచ్ సి కి వచ్చి డాక్టర్ సలహాలు సూచనలు తీసుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. అనంతరం పీహెచ్ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వ్యాధులు గురించి వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో 81 మంది పాల్గొని ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాము యు పి హెచ్ సి రామవరం, మెడికల్ ఆఫీసర్ కే రాజేశ్వరి, కవిత ,ఏఎన్ఎం శిరీష, మెప్మా ఆర్పి, నాగమణి, రాధిక, ఏడబ్ల్యుటిఎస్ ,ఆశాలు భవాని, రాజమణి, ఆయాలు సరిత, రాణి, సుజాత, నిర్మల, సుదర్శన్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రోత్సవాల నేపథ్యంలో మండపం వద్ద ప్రత్యేక పూజలు...!

**- భక్తిశ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొంటున్న భక్తులు.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, సెప్టెంబర్ - 14 (అక్షరం న్యూస్):**
గణపతి హోమం చేయడం ద్వారా ఎలాంటి పుణ్య ఫలాలు లభిస్తాయనే విషయంపై ప్రత్యేక కథనం మీకోసం అందించే ప్రయత్నం చేస్తోంది.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని (కోరుట్ల బస్టాండ్) శ్రీసాయి గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.అష్టమి సందర్భంగా అర్చకులు వేద పండితులు గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు అనంతరం.. గణపతి హోమాన్ని అత్యంత శాస్త్రోక్తంగా నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు రావడంతో మండపంతో పాటు పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి.హోమం చేయడం ద్వారా ఎలాంటి పుణ్య ఫలాలు లభిస్తాయని అర్చక స్వాములు,వేద పండితులను మీడియాగా అడగగా.. విఘ్నాలన్నీ తొలగి సకల శుభాలు,అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని అన్నారు. మరి ముఖ్యంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏదో ఒక రోజు గణపతి హోమం మండప నిర్వాహకులు చేపించడం ద్వారా శుభ ఫలితాలు ఉంటాయని శాస్త్రాల్లో ఉందని వెల్లడించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలంటేనే ఆ తొమ్మిది రోజులపాటు పూజా కార్యక్రమాలు హోమాలు చేయడం ద్వారా అత్యంత విశేషమని అన్నారు. మిగతా రోజులతో పోలిస్తే గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా యజ్ఞ హోమాలు చేయడం ద్వారా ఉత్తమని అర్చక స్వాములు వేద పండితులు పేర్కొన్నారు.గణపతి హోమం 8 ద్రవ్యాలతో వినాయకుడికి హోమం చేయడం,అష్ట ద్రవ్యాలతో చేసినటువంటి హోమం ద్వారా లోక కళ్యాణం జరగడమే కాకుండా సర్వవిఘ్నాలు తొలగి అంతా శుభం జరుగుతుందని అర్చక స్వాములు చెప్పారు. గణపతి హోమాన్ని జరిపించిన.. హోమాన్ని భక్తిశ్రద్ధలతో వేద మంత్రలను విన్న ( హోమాన్ని చేసిన చూసి తిలకించిన) వారందరికీ అష్టైశ్వర్యాలు లభిస్తాయని వేద పండితులు చెబుతున్నారు. భక్తిశ్రద్ధలతో మహిళా భక్తులు కుటుంబ సమేతంగా గణేష్ మండపానికి సాంప్రదాయ దుస్తులను అలంకరించుకొని.. అత్యంత భక్తిశ్రద్ధలతో గణపతి హోమాన్ని తిలకించి స్వామివారి సేవలో తరించారు.గత 7సంవత్సరాలుగా శ్రీసాయి గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో విజయవంతంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు మండప నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా మహిళా భక్తులు.. ప్రత్యేక మంగళహారతులు,108 ప్రసాదాల సమర్పణ,మహా లింగార్చన,గణపతి హోమం, స్వామివారికి శాకంబరీ అలంకరణ,108 కాయిన్స్ తో అభిషేకం,వివిధ రకాల పండ్లు,పుష్పాలతో అభిషేకం,కుంకుమ పూజలు,సహస్ర దీపారాధన,గణేష్ నవరాత్రులు నిత్యం అన్నదానం,ప్రత్యేక పూజలు చేస్తున్నట్లు సుమన్ పంతులు,స్థానిక భక్తులు చెబుతున్నారు. మంటప హనుమాన్ భజన మండలి సభ్యుల ప్రత్యేక భజన కార్యక్రమాలు నిర్వహించారు.విగ్రహదాత రావికంటి ధనలక్ష్మి-రవీందర్,అన్నదాతలు తీగల శైలజ-వెంకటేశ్వరరావు(శాశ్వత వినాయక మండప దాత),సామ తిరుమల - వీర రమణ,ముద్రకొల ఆకాంక్ష - గణేష్,బండారి కవిత-శేఖర్,మధు సంజన - రామ్ వైభవ్,కముటల సోదరులు,చికోటి జ్యోతి-నాగరాజు,దూపం రాజశ్రీ - సతీష్ దంపతులు అన్నదాతలుగా నిలిచి భక్తి భావాన్ని చాటుకున్నారు.108 ప్రసాదాల సమర్పణ సమయంలో సుహాసినిలకు ప్రత్యేక బహుమతులను మరియాల రాజయ్య అండ్ సన్స్ అందజేశారు.చార్ల స్వాతి మహేష్ రెడ్డి దంపతులు పూజలో పాల్గొన్న సుహాసినిలకు చీరలు బహుమతిగా అందజేశారు.గత 7ఏండ్లుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు శ్రీసాయి గణేష్ సేవా సమితి సభ్యులు ఘనంగా చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# మహిళల భద్రత షీ టీం బాధ్యత

**- 8712682131 కి ఫోన్ చేసి తమ సమస్యని తెలియజేసుకోవచ్చు...**
**-షీ టీం ఎస్సై రమాదేవి...**




**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/సెప్టెంబర్14/అక్షరం న్యూస్ :**
జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు జిల్లా షీ టీం ఎస్సై రమాదేవి శనివారం ప్రియదర్శిని డిగ్రీ కాలేజీ, సింగరేణి ఉమెన్స్ కాలేజీలో మహిళల లపై జరుగుతున్న నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలపై లైంగిక వేధింపులు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, బ్లాక్మెయిలింగ్ ఇతర ఇబ్బందులు ఎదురుకున్నప్పుడు మహిళలు జిల్లా షీ టీమ్స్ ను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లా షీ టీమ్స్ ఫోన్ నంబరు 8712682131 కి ఫోన్ చేసి తమ సమస్యని తెలియజేసుకోవచ్చని అన్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గొప్యంగా ఉంచబడతాయని అన్నారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే నేరస్తుడిని షీ టీం కార్యాలయానికి కి పిలిచి వారి తల్లీదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పరిస్థితిని బట్టి నిందితుడిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు.బాలికలకు, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నిర్భయంగా షీ టీమ్ ను సంప్రదించవచ్చని తెలి పారు. ఈ ప్రోగ్రామ్ లో షీ టీం ఎస్సై రమాదేవి,షీ టీం కానిస్టేబుల్ నాగయ్య, కాలేజీ సిబ్బంది తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగభూపాలెం ,చింతల చెరువు అభివృద్ధికి రూ.9.50 కోట్లు మంజూరు

**- చెరువుల సుందరికరణతో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి**
**కొత్తగూడెం ఎమ్మెల్యే: కూనంనేని**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ సెప్టెంబర్.14/ అక్షరం న్యూస్:**
చెరువుల సుందరీకరణతో పర్యాటక కేంద్రంగా మారితే ఈ ప్రాంతం అభివృద్ధి సాదిస్తుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలోని రెండు చెరువులకు అభివృద్ధి నిధులు మంజురైయ్యాయి. గతపాలకుల నిర్లక్ష్యంతో ఎలాంటి అభివృద్ధికి నోచుకోక శిధిలమై కృంగిపోయి ప్రమాదకర పరిస్థితికి చేరిన సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం చెరువు ప్రాజెక్టుకు అభివృద్ధికి, అదేవిధంగా చుంచుపల్లి మండలంలోని చింతల చెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రిని పలుమార్లు సంప్రదించి వత్తిడి చేసిఫలితంగా నేటికి నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసిందని. ఇందుకు సంబంధించిన వివరాలకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శనివారం వెల్లడించారు. సింగభూపాలెం చెరువు ప్రాజెక్టు కట్ట అభివృద్ధితోపాటు సుందరీకరణ చేపట్టి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు రూ.8.50 కోట్లు, అదేవిధంగా చుంచుపల్లి మండలంలోని చింతలచెరువు ఆధునీకరణ, కట్ట అభివృద్ధికి రూ.కోటి మంజూరి లభించిందని కూనంనేని తెలిపారు. ఈ నిధులతో త్వరలో పనులు ప్రారంభం అవుతాయని, ఫలితంగా సింగభూపాలెం చెరువు నీటి వృధా అరికట్టడమేకాకుండా నీటి సామర్థ్యం పెరిగి చెరువు పరివాహక రైతులకు మేలుజగురుతుందని తెలిపారు. సుందరీకరణతో పర్యాటక కేంద్రంగా మారితే ఈ ప్రాంతం అభివృద్ధి సాదిస్తుందని తెలిపారు. అదేవిధంగా చుంచుపల్లి మండలం చింతల చెరువుతో ప్రతియేటా సమీప ప్రాంతాలకు ముంపుకు గురి అవుతున్నాయని, ఈ సమస్యకు శాశ్వత పరిస్కారం లభిస్తుందని కూనంనేని తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి దౌల్తాబాద్‌లో ఘనంగా సన్మానం...



**మెదక్, బ్యూరో, హత్నూర, సెప్టెంబర్, 14( అక్షరం న్యూస్):**
సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్రం ఉపాధ్యాయులు సత్యనారాయణ రాజు కొనసాగుతున్నారు 5 సెప్టెంబర్ రోజున జిల్లా కేంద్రం ఆడిటోరియంలో సంగారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయు లుగా అవార్డు అందుకున్నారు ప్రధానోపాధ్యాయులు కందప్ప స్వాగతం పలుకుతూ ఘనంగా సన్మానించి ఆయన మాట్లాడుతూ దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అవార్డు రావడంతో చాలా సంతోషకర ము ఇలాంటి అవార్డు వారి సేవలు గుర్తించి ఇంకెన్నో అవార్డులు రావాలని కోరుకుంటూ హర్షం వ్యక్తం చేస్తూ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు ఉమారాణి రాజేశ్వరి, మంజుల సునీత కీర్తి సంతోష్ వెంకటేశం తిరుపతి రావు రమేష్ పి టి ఓ రామరాజు సుధీర్ ,శ్రీనివాస్ నరసింహా రెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారిన పాలన తీరు మారదా?...

**ప్రజా పాలన ఏడవ గ్యారెంటీ అర్థమేమిటి?...**
**మణుగూరులో అరెస్టు చేసిన సి ఎల్ సి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ జి.లక్ష్మణ్ ,నారాయణ రావు తదితరులను వెంటనే విడుదల చేయాలి... గౌని ఐలయ్య సిపిఐ (ఎం -ఎల్ )న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి...**



**మహబూబాబాద్/గార్ల/సెప్టెంబర్ 14/అక్షరం న్యూస్...**
కరకగూడెం బూటకపు ఎన్కౌంటర్ విషయమై నిజ నిర్ధారణకు వెళ్తున్న పౌర హక్కుల సంఘం(సి ఎల్ సి ) రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ జి.లక్ష్మణ్,రాష్ట్ర కార్యదర్శి నారాయణరావు,సహాయ కార్యదర్శి కుమారస్వామి తదితర 11 మంది హక్కుల సంఘ%శీ% నాయకుల్ని మణుగూరు సమీపంలో పోలీసులు నిర్బంధించడాన్ని సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య తీవ్రంగా ఖండించారు. ప్రజాపాలన అంటూ పౌరహక్కుల రక్షణను ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభత్వం ఆ హామీలను తుంగలో తొక్కుతున్న దన్నారు. మహబూబాబాద్ జిల్లా,బయ్యారం మండల కేంద్రంలోని స్థానిక గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, నిజనిర్ధారణకు వెళ్లుతున్న వారిని ఆపడం అంటే వాస్తవాలు బయటకు రాకుండా తొక్కిపెట్టడమే అవుతుందన్నారు. నిజమైన ఎన్కౌంటర్ అయితే నిజ నిర్ధారణ బృందాన్ని జరిగిన ప్రాంతానికి అనుమతించాలని,

కరకగూడెం ఎన్కౌంటర్ పోలీసులు పక్కా పథకం ప్రకారం కాల్చి చంపడం వల్లనే నిజనిర్ధారణ బృందాన్ని, పత్రికల వారిని అనుమతించ కుండా, బయట ప్రపంచానికి వాస్తవాలు తెలియకుండా చేయుటకు నిజ నిర్ధారణ బృందాన్ని అశ్వాపురం పోలీసు స్టేషన్లో నిర్బంధించారని అన్నారు. నిజనిర్ధారణ బృందాన్ని విడుదల చేసి ఎన్కౌంటర్ జరిగిన ప్రదేశాన్ని సందర్శించి, వాస్తవాలను తెలుసుకొనుటకు అనుమతించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మారినా పాలన తీరు మారటం లేదనటానికి బూటకపు ఎన్కౌంటర్లు,అక్రమ నిర్బందాలే నిదర్శనమన్నారు. ప్రభుత్వం మారినా పాలన తీరు మారటం లేదనటానికి బూటకపు ఎన్ కౌంటర్లు,అక్రమ నిర్భందాలే నిదర్శనమన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రజాస్వామిక పాలన అనే ఏడవ గ్యారంటీ ని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. ఈసమావేశంలో బయ్యారం మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి బిక్షం,పార్టీ గ్రామ నాయకులు కొదుమూరి నాగేశ్వరరావు, బీరెడ్డి సంగయ్య,కోనూరి యుగందర్,ఎనుగుల మురళీ, నిడికొండ మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి నదిలో గణేష్ నిమజ్జనోత్సవానికి పకడ్బందీ చర్యలు

**జిల్లా వ్యాప్తంగా 1537 గణేష్ విగ్రహాల ఏర్పాటు**
**కరకట్ట వద్ద గణేష్ నిమజ్జోత్సవ ప్రదేశాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ: రోహిత్ రాజు**



**భద్రాద్రి జిల్లా/ భద్రాచలం/ సెప్టెంబర్.14/ అక్షరం న్యూస్**
గణేశ్ నవరాత్రులు ముగించుకొని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి సౌకర్యాలు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు. శనివారం నిమజ్జనం జరిగే ప్రదేశాలను జిల్లా ఎస్పీ పరిశీలించారు. నిమజ్జన సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారి సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరుగుతుందని వివరించారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలు మరియు నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేయనున్నామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు. ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసు వారి సూచనలను పాటించాలని కోరారు. చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో, శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో మొత్తం 1537 విగ్రహాలతో పాటు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి కూడా ఎక్కువ మొత్తంలో భద్రాచలానికి నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఏలాంటి సౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టడమైనదని తెలిపారు.

## మారుపేర్లు, విజిలెన్స్ బాధితుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాం

**ఏఐటియుసి అద్యక్షులు సీతారామయ్య.**




**జ్యోతి నగర్ సెప్టెంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
సింగరేణి లో మారు పేర్ల మరియు విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితుల సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం తో వచ్చే నెలలో జరిగె స్ట్రక్చర్ సమావేశంలో వన్ టైమ్ సెటిల్మెంట్ కింద కృషి చేస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు కామ్రేడ్ వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. శని వారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో మారుపేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితులు సీతారామయ్య కు వినతి పత్రం ఇచ్చారు . అనంతరం సీతారామయ్య మాట్లాడుతూ సింగరేణి లో వివిధ కారణాల వల్ల వందలాది మంది కార్మికుల పిల్లలకు యాజమాన్యం విజిలెన్స్ పేరుతో, మారుపేర్లు ఉన్నాయనే పేరుతో ఉద్యోగాలు ఇవ్వలేదని, ఇట్టి విషయం లో 2022 లో అప్పటి గుర్తింపు సంఘం తో పాటు ఐదు జాతీయ సంఘాలు వీరికి ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశాయని ఆయన అన్నారు. నోటి మాట గా మాట్లాడుకోవడం జరిగిందని, ఎలాంటి అగ్రిమెంట్ జరగలేదని ఆయన అన్నారు. ఎన్నికల వల్ల ఆలస్యం జరిగిందని, అక్టోబర్ లో జరిగే స్ట్రక్చర్ సమావేశాల్లో వీరి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు వై.వి.రావు, కే.స్వామి, ఆరెల్లి పోషం, ఎం.సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లిమండల పాస్టర్ల కమిటీ ఎన్నిక



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), సెప్టెంబరు 14:**
మండల కేంద్రంలోని కర్మేల్ బాప్టిస్ట్ చర్చిలో నియోజకవర్గం పాస్టర్ల కమిటీ కో-ఆర్డినేటర్ బాలస్వామి ఆధ్వర్యంలో శనివారం మండల పాస్టర్ల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చెరుపల్లి రాజు, ఉ పాధ్యక్షుడిగా గంధమల్ల డానియేలు, జనరల్ సెక్రెటరీగా నల్ల సుకుమార్, జాయింట్ సెక్రెటరీగా బొల్లెపల్లి వెంకట్, ట్రెజరర్గా కొండ థామస్ ఎన్నికయ్యారు. కమిటీ మెంబర్లుగా పన్నీరు సుధాకర్, గుర్రపు వెంకటస్వామి, సలహాదారులుగా గుండె జోసఫ్, ఎడ్ల మాజాస్, తోపునూరి సంతోష్, పన్నీరు ప్రభాకర్, గుండారపు మార్క్ లుఎన్నికయ్యారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలి

**సాఫిగా నిమజ్జనం పూర్తవ్వాలి**
**జిల్లా కలెక్టర్ తో కలిసి నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించిన కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా**





**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) సెప్టెంబర్ 14 :**
గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు,శనివారం లింగాల ఘనపురం మండలంలోని నెల్లుట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని నెల్లుట్ల చెరువు వద్ద గణేష్ నిమజ్జనానికి చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా పర్యవేక్షించారు. వినాయక నిమజ్జన ఏర్పాట్లను పట్టిష్టంగా చేపట్టెందుకు విద్యుత్తు, నీటిపారుదల, రోడ్లు భవనాలు, మత్స్యశాఖ తదితర శాఖల అధికారులను ఆదేశించిన్నట్లు కలెక్టర్ తెలిపారు నిమజ్జన ప్రాంగణం లో లైట్స్ ఏర్పాటు చేస్తున్నామని, అలాగే విగ్రహాలు తీసుకుని వచ్చే రహదారిలో కూడా లైట్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. నిమజ్జన సమయంలో ఇతరులను ఆ ప్రదేశానికి రాకుండా కట్టుదిట్టంగా బ్యారికేడ్ లను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు .అధికారుల తోపాటు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కూడా అందుబాటులో ఉంటారని తెలిపారు,గణేష్ విగ్రహ నిమజ్జనానికి వివిధ శాఖల అధికారులకు విధులు కేటాయించామని, క్రేన్ లను తెప్పిస్తున్నామని, వాహనాల రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ అధికారులకు సూచనలు ఇస్తూ, అపశ్రుతులకు తావు లేకుండా వినాయక నిమజ్జనం సాఫిగా ముగియాలని తెలిపారు కమిషనర్ ఆఫ్ పోలీస్ వెంట డిసిపి రాజమహేంద్ర నాయక్, జనగామ ఏసీపీ పార్ధసారథి, తదితర పోలీస్ శాఖ, నీటిపారుదల రోడ్లు భవనాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలు స్వీయ పరిశుభ్రత పాటించాలి...

## విజయవంతమైన ఉచిత మెగా వైద్య శిభిరం... 650 మంది పేద ప్రజలకి మందుల పంపిణీ... నిరుపేదలకి 250 మందికి నిత్యవసర సరుకులు పంపిణీ...

**మహబూబాబాద్/గార్ల/సెప్టెంబర్14/అక్షరం న్యూస్...**

ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ఆధ్వర్యంలో గార్ల మండల కేంద్రంలో జరిగిన ఉచిత మెగా వైద్య శిబిరంలో శ్రీ సత్య లయన్స్ కంటి హాస్పిటల్ చారిటబుల్ ట్రస్ట్, టేరాడేటా స్వచ్ఛంద సంస్థ, జనహిత సేవా ట్రస్ట్, సుశ్రుత ఫౌండేషన్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముల్కనూరు గార్ల మండలం సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం ఎదురుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం నందు ఏర్పాటు చేశారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో డిఎంహెచ్ఓ మురళీధర్,పిఎసియస్ ఛైర్మన్ వడ్లమూడి దుర్గ ప్రసాద్, జిల్లా సూపరింర్డెంట్ డాక్టర్ వెంకట్రాములు పలువురు ముఖ్యులు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో 650 మంది కి పైగా రోగులు తమ తమ సమస్యలను డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ఆధ్వర్యంలో పాల్గొన్న జనరల్ ఫిజీషియన్ , ఎంఎస్ సర్జికల్ ,పీడియాట్రీక్, డెంటల్,కంటి, చర్మ, ఆర్థోపెడిక్ ,ఆయూష్, మహిళల, పిల్లల మరియు సుఖ వ్యాదులు సమస్యలను చూపించుకోని ఉచిత మందుల తీసుకోవటం జరిగింది. ఈ వైద్య శిబిరంలో శ్రీ సత్య లయన్ కంటి హాస్పిటల్ వారు కంటి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణి చేశారు. ఈ మెగా వైద్య శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులచే చికిత్స, ఉచిత పరీక్షలు నిర్వహించుట, ఉచిత మందులు పంపిణీ చేశారు. అనంతరం నిరుపేద 250 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయి, వారి యొక్క సమస్యల నివారణ కోసం ఏర్పాటుచేసిన మెగా ఉచిత వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ సత్య లయన్ కంటి హాస్పిటల్ స్వచ్ఛంద సంస్థ, జనహిత సేవ ట్రస్ట్, టేరాడేటా స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో టీబీ ఉన్న రోగులకు ప్రత్యేకంగా న్యూట్రిషన్ కిట్స్,





గత కొద్ది రోజుల వర్షాలు, వరదలకి ఇబ్బంది పడుతున్న పేద ప్రజలకి, వరద బాధితులకు 250 మందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో పిఎసియస్ ఛైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జిల్లా సూపరింర్డెంట్ డాక్టర్ వెంకట్రాములు, డిఎంహెచ్ఓ మురళీధర్, ఎస్సై జీనత్ కుమార్, డాక్టర్ రోయూాద్రు సురేష్, డాక్టర్ ధారావత్ రెడ్డి నాయక్, సుశ్రుత పౌండేషన్ డాక్టర్ రవిందర్,డాక్టర్ శ్రీధర్ గౌడ్, డాక్టర్ కరుణాకర్, పంచాయతీ కార్యదర్శి కిషన్ నాయక్, టేరాడేటా గణేష్, జనహిత చారిట్రబుల్ ట్రస్ట్ ఎస్ ఎన్ మూర్తి, డా.జ్యోతి, డా.కిరణ్, గార్ల కమ్యూనిటీ ఆరోగ్య కేంద్ర వైద్యులు, ఆశ, ఏఎన్ఎం నర్సులు,గార్ల మండల నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమం....

### - ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాయం.



భద్రాద్రికొత్తగూడెం, పినపాక, సెప్టెంబర్ 14(అక్షరంన్యూస్):

ఏడూళ్ళ బయ్యారం గ్రామ పంచాయతీ సెంటర్ లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నవరాత్రుల వేడుకల్లో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు ఘన స్వాగతం పలికారు. గత 45 ఏళ్లుగా గ్రామ పంచాయతీ సెంటర్ లో గణేష్ ఉత్సవాలు జరుగుతున్నాయని, తమ తల్లదండ్రులు 20 ఏళ్లు నిర్వహించిన అనంతరం గణపతి నవ రాత్రుల వేడుకలు నిర్వహించే భాధ్యత తాము తీసుకున్నట్లు గణేశ్ ఉత్సవ కమిటీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వివరించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అత్యంత భక్తశ్రద్ధలతో జరుపుతున్న గణేష్ ఉత్సవ కమిటీని అభినందించారు. అనంతరం మహాగణపతి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. విఘ్నధిపతి అయిన గణేశుడు ఆది దేవుడు అని, ప్రకృతి విపత్తులు రాకుండా, పాడిపంటలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలు జీవించాలని కోరారు. ఈ సంధర్భంగా ఉత్సవ కమిటీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని ఘనంగా సన్మానించారు. అనంతరం గంద్రాతి సమ్మయ్య - వెంకటరమణ , దంపతులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో ఏడూళ్ళ బయ్యారం సీఐ వీ వెంకటేశ్వర రావు అతిథిగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమానికి సుమారు 1200 మంది హాజరై, అన్న ప్రసాదాన్ని స్వీకరించినట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాజా మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, వుడుముల లక్ష్మీ రెడ్డి, జీ.శ్రీనివాసరెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గంద్రాతి ప్రవీణ్ కుమార్, తోట గంగాధర్, వుడుముల రవీందర్రెడ్డి, గీద వేంకటేశ్వర్లు, కడెం సర్వేశ్, కే శివ, సంపత్, గుండు ప్రకాష్, వంగలపూడి గురు గణేశ్, కొప్పుల జగదీష్ కే సందీప్ రెడ్డి, తదితర సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గణనాధులని దర్శించుకొని పలు మండపాలలో అన్నదానం ప్రారంబించిన బిజేపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి..



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకోని రామగుండం నియొజకవర్గంలోని పలు మండపాలలో కొలువుదీరిన గణనాధుడి విగ్రహాలని శనివారం రామగుండం బిజేపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి దర్శించుకున్నారు..విఠల్ నగర్ ,మార్కండేయకాలని,లక్ష్మీనగర్ లలో ఏర్పాటుచేసిన గణనాధులని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం లక్ష్మీనగర్ వ్యాపార కూడలిలో ఎర్పాటుచేసిన గణనాదుడిని దర్శించుకొని వారు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ గణనాధుడి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై ఉండి వారు చేసే ప్రతీ కార్యం ఆ వినాయకుడి ఆశీస్సులతో విజయవంతం కావాలని ఈ సంధర్బంగా ఆ భగవంతున్ని కోరుకున్నారు..ఈ కార్యక్రమంలో సుధీర్,వెంకటరమణ,సతీష్,బాలు,పద్మ,సంపూర్ణ తదితరులు పాల్గోన్నారు.

## పుట్టినరోజు నిరుపేదలక బియ్యం పంపిణీ



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

యువ పారిశ్రామికవేత్త. కాంట్రాక్టర్. అంబటి సంతోష్ రావు జన్మదినం సందర్భాన్ని పురస్కరించుకొని సామాజిక స్వచ్ఛంద సేవకులు డాక్టర్ దేవీ లక్ష్మీ నరసయ్య ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని 5ఇన్క్ లైన్ చెందిన రజియాకు 25 కేజీల బియ్యం అందించి సహాయం చేశారు.. సామాజిక స్వచ్ఛంద సేవకులు డాక్టర్ దేవీ లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తన పుట్టినరోజును మరియు పెళ్లిరోజు ఇతరత్ర సేవా కార్యక్రమాలు చేస్తున్న యువ నాయకులు అంబటి సంతోష్ రావు నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలి. పేదవారికి మరియు చాలామంది యువతకు ప్రోత్సాహం అందించాలని ఆ భగవంతుని కోరుకుంటున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో చిగురు మల్లేష్. రజిత తదితరులు పాల్గొన్నారు..

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు మెడికల్ చెకప్‌లు రద్దు చేయకపోతే ఉద్యమం తప్పదు..

### కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ హెచ్చరిక..!



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సింగరేణి రామగుండం ఆర్జీ వన్ పరిధిలో సివిక్ మెయింటెనెన్స్ కాంట్రాక్టు కార్మికులకు మెడికల్ చెకపల పేరుతోవేదించొద్దని మెడికల్ చెకప్పుల విషయంలో సింగరేణి యాజమాన్యం పునరా ఆలోచన చేయాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్టు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శనివారం ప్ల కార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కడారి సునీల్ తోకల రమేష్ మద్దెల శ్రీనివాస్, శనిగల శ్రీనివాస్ అబ్దుల్ కరీం శనిగరపు చంద్రశేఖర్ మాట్లాడుతూ మెడికల్ చెకప్ లు వెంటనే,రద్దు చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. 25, 30 సంవత్సరాల నుండి పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఎలాంటి చట్టబద్ధ హక్కులకు నోచుకోక పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరుగక ఒకపక్క ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటే మెడికల్ చెకప్ ల పేరుతో ఉద్యోగ భద్రతకు అభద్రత నెలకొనే పరిస్థితులు ఉన్నాయని యాజమాన్యం సహృదయంతో రామగుండం ఆర్జీవన్ లో జరుగుతున్న మెడికల్ టెస్టులను వెంటనే రద్దు చేస్తూ సర్కులర్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులు ఐక్యంగా మెడికల్ చెకప్ లకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మెడికల్ చెకప్ లు నిరసిస్తూ సెక్టర్ వన్ సెక్టర్ టు సివిక్ మెయింటెనెన్స్ కార్మికులు పోస్ట్ ఆఫీస్ దగ్గర నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొమరమ్మ, చంద్రారెడ్డి,సతీష్ సారయ్య, రమ కేతమ్మ,సుధాకర్,లక్ష్మి, దుర్గయ్య, శ్రీనివాస్,శేషు, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పర్యటన సక్సెస్ ...సిబ్బందికి అభినందనలు తెలిపిన సీపీ

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధి ధర్మారం, జూలపల్లి, పెద్దపల్లి మండలాల పరిధిలలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కోసం తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రివర్యులు దుద్దిల్లా శ్రీ శ్రీధర్ బాబు , పెద్దపల్లి ఎంపి వంశీ , ఎమ్మెల్యే లు, శనివారం పెద్దపల్లి జిల్లాలో పర్యటించారు. వారి పర్యటన సందర్బంగా భద్రత పరమైన ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, సభకు వచ్చే మార్గాలపై, డిప్యూటీ సీఎం గారు పర్యటించే ప్రాంతాలలో పూర్తిస్థాయిలో నిఘా, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లకు అవసరమైన చర్యలు, ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పలు ప్రాంతాల నుండి బహిరంగ సభకు వచ్చే వాహనాలకు, ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, పర్యటన సజావుగా సాగేలా కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు నిర్వహించిన పోలీస్ సిబ్బందికి, అధికారులకు, స్పెషల్ పార్టీ సిబ్బంది, బీడీ టీం సిబ్బంది కి కాన్వాయ్ సిబ్బందికి రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజీ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## మొదలైన భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, సెప్టెంబర్ - 14 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో బిజెపి జిల్ల అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ చేతుల మీదుగా ప్రారంభం అయ్యింది

ఈ కార్యక్రమంలో మొదలుగా బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, ఎస్సీ మోర్చ జిల్ల అధ్యక్షులు సంటి మహేష్ లకు బిజెపి పార్టీ సభ్యత్వం ఇవ్వడం జరిగింది ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ బిజెపిబిజెపి పార్టీ దేశ్ ప్రజల మద్దతుతో మూడు పర్యాయాలు అధికారంలో ఉన్న దేశం కోసం దేశ ప్రయోజనాల కోసం , దేశ అభివృద్ధికోసం ,ప్రపంచం లోనే భారత్ ను విశ్వగురువుగా తీర్చిదిద్దడానికి నరేంద్ర మోడి వికసిత్ భారత్ లక్ష్యంగా నిర్విరామంగా కృషి వల్లే ఈరోజు భారత్ ప్రపంచంలోనే ఐదవ ఆర్థిక అభివృద్ధి దేశంగా ఎదుగింది భారత రాజ్యాంగ విలువలను కట్టుబడి ప్రజా స్వామ్య పాలన కేవలం బిజెపి తోనే సాధ్యం భారత అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళుతున్న నరేంద్ర మోడి నాయకత్వాన్ని బలపరుస్తూ జాతీయ వాద భావజాలంతో దేశ రక్షణ అభివృద్ధిని కాంక్షించే బిజెపి పార్టీకి ప్రతి ఒక్కరూ సభ్యులుగా చేరాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్ల ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్,నాయకులు పిన్నింటి హనుమండ్లూ,అక్కపెల్లి వివేక్ రెడ్డి,మజీ రూరల్ ఎంపీపీ బండ మల్లేశం, గుడిసె మనోజ్, రేగుల రాజ్ కుమార్,మైలారం శ్రీనివాస్, గోపు బాలరాజు,మెరుగు లక్ష్మన్,నామాల శేఖర్,మామిండ్ల లక్ష్మిరాజం,రంజిత్ రెడ్డి, రేగుల శ్రీకాంత్,బిళ్ళ కృష్ణ,అన్నం నర్సయ్య, సగ్గ రాహుల్ బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది.

## మణుగూరు కేంద్రంలో నిర్భంధించిన పౌరహక్కుల సంఘం నేతలను వెంటనే విడుదల చేయాలనీ తెలంగాణ రైతుకూలీ పోరాట సమితి

### అఖిలభారత కార్మికసంఘాలసమాఖ్య పెద్దపల్లి జిల్లా కమిటీలడిమాండ్

**జ్యోతి నగర్ సెప్టెంబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

మణుగూరు కేంద్రంలో నిర్బంధించిన పౌర హక్కుల సంఘం నేతలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రైతు కూలి పోరాట సమితి జిల్లా కన్వీనర్ వెలుతురు సదానందం ఏఐఎఫ్టియు జిల్లా నాయకులు. టి రత్నకుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.దేశంలో రాష్ట్రంలో,రోజురోజుకు మానవ హక్కులు హరించబడుతున్నాయి. అప్రకటీత నిషేదాలు. అక్రమ నిర్భందాలు పెరుగుతున్నాయి.ఖమ్మం జిల్లా రఘునాథపల్లి -కరికేగూడెం మధ్య జరిగిన ఎన్కౌంటర్ పై నిజానిర్దరణ కు వెళుతున్న బృందలను 14-9-2024న మణుగూర్ పోలీసులు నిర్భందించారు. ఇది అప్రజాస్వామికచర్య. రాష్ట్ర పరిధిలో జరిగే బూటకపు ఎన్కౌంటర్ లో రాష్ట్ర ప్రభుత్వం పాత్ర కూడా ఉంది అనడంలో సందేహంలేదు. వికసిత్ భారత్ పేర మోడీ అమితాషా లు పచ్చని అడవుల్లో రక్తపుటేరులు పారిస్తున్నారు. అమూల్యమైన ఖనిజాలను, సహజసంపదలు, బడా కంపెనీ లకు కట్టబెట్టడానికే ఆపరేషన్ కాగర్ పేర ఈ మరణాహోమం జరిపిస్తున్నారు. బార్డర్ లో ఉండవలసిన సాయుధ బలగలను, %ఎఐంట, ఎతీజూట%,వారిని అడవుల్లో కూబింగ్ లకు దింపి ఆదివాసులనుఅణిచివేస్తూ న్నారు. జల్ జంగల్ జమిన్ ఇజ్జత్ కై పోరాడే ఆదివాసుల కార్పొరేట్ కంపెనీ లకోసం నిర్వాసితులను చేయడం హక్కుల హనన0 కాక మరేమిటి? ఆపరేషన్ కాగర్ పేర మావోయిస్టురహిత దేశం చేస్తాం అంటూన్నారుదేశంలో మతోన్మదాన్ని పెంచిపోసిస్తూ %ంఎ, ర్, ఎఎ% మైనార్టీ లను అణిచివేస్తూ న్నారు. భారత రాజ్యంగాన్ని కాలరాయచుస్తున్నారు. అధికారంలోకి రాకముందు చిలకపలుకులు పలికిన కాంగ్రేస్ నేడు బీజేపీ తో జతకలిసి ప్రజాహక్కులను నిర్భయంగా హరించివేస్తుంది.రాష్ట్రపరిధిలో జరుగుతున్న ఎన్కౌంటర్ లపై సిట్టింగ్ జడ్జి చేన్యాయవిచారణ జరిపించాలి. ఆపరేషన్ కాగర్ ను నిలిపివేస్తూ అడవుల్లోని సాయుధ పోలీస్, పారామిలటిరి బలగాలను వెనక్కి రప్పించాలి. ఆదివాసులపై అక్రమంగా బనాయించిన కేసులను రద్దు చేయాలి. జైల్లలో మగ్గుతున్న రాజకీయఖైదీ లను బేషరత్ గా విడుదల చేయాలి.ప్రజస్వామిక హక్కులకోసం పోరాడే సంస్థలపై, ప్రజాసంఘాలపై అప్రకటిత నిషేదాలను నిలిపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు.



## బాధ్యతగల ఎమ్మెల్యేలు బజారున పడి తన్నుకోవడం బాధ కలిగించింది

కరీంనగర్: (అక్షరంన్యూస్)

బాధ్యతగల ఎమ్మెల్యేలు బజారున పడి తన్నుకోవడం బాధ కలిగించిందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పర్యటన సందర్భంంగా..ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, అరెకపూడి గాంధీ వ్యవహారంపై స్పందించారు. ఎమ్మెల్యేలు రోడ్డెక్కి కొట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం ఏం చేయాలో అది చేస్తుందన్నారు. "ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాన్ని గౌరవించాలని ఉపేక్షించాం. గత భారాస ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది. ప్రతిపక్ష హోదా లేకుండా సీఎల్పీ సీటును సైతం గుంజుకున్నారు. వాళ్ల మాదిరిగా మేము ప్రవర్తించడం లేదు. అసెంబ్లీలో ప్రతిపక్షం గొంతు వినిపించాలని కోరుకుంటున్నాం. ప్రతిపక్ష నేతలంటే మాకు గౌరవం ఉంది. అసెంబ్లీలో అధికార పార్టీ ఎవరో.. ప్రతిపక్ష పార్టీ ఎవరో స్పీకర్ వెల్లడించారు. శాంతిభద్రతలు కాపాడటం మా ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత. భాజపా ఉనికి కోసం రాజకీయ డ్రామాలు ఆడుతోంది" అని భట్టి విక్రమార్క విమర్శించారు.

# ఫిరాయింపుల్లో బీఆర్ఎస్‌కు డాక్టరేట్

80 మంది ఎమ్మెల్యేల బలం ఉన్నా చేర్చకున్నరు -దళితులు సీఎల్పీ లీడర్ అయితే ఓర్వలేదు

అప్పుడు రాజకీయ పునరేకీకరణ అన్నరు కదా -బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటై మా ప్రభుత్వాన్ని కూలగొడ్తమని బెదిరించిండ్రు

మా మనోధైర్యం దెబ్బతీస్తె ఊకుంటమా -బీఆర్ఎస్ నేతలు ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలె

కౌశిక్ రెడ్డి ఆంధ్రోళ్లపై మాట్లాడిన వీడియో కేటీఆర్ కు పంపుతం -హైదరాబాద్ ఇమేజ్ దెబ్బతీసే కుట్రలు సహించం




హైదరాబాద్: (అక్షరంన్యూస్)

పార్టీ ఫిరాయింపుల్లో బీఆర్ఎస్ డాక్టరేట్ చేసిందని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇవాళ గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 80 మంది ఎమ్మెల్యేల బలం ఉన్నా కాంగ్రెస్ పార్టీ శాసనసభాపక్షాన్ని బీఆర్ఎస్ లో విలీనం చేసుకున్నారని గుర్తు చేశారు. ఒక దళితుడు సీఎల్పీ నేతల అయితే ఓర్చులేకే కేసీఆర్ ఫిరాయింపులను ప్రోత్సహించారని అన్నారు. అప్పుడు రాజకీయ పునరేకీకరణ అంటూ కొత్త భాష్యం చెప్పారని విమర్శించారు.తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రగతి భవన్ ను జ్యోతిబాఫూలే ప్రజాభవన్ గా మార్చామని, ముళ్ల కంచెలు తొలగించామని, ప్రజాస్వామ్యయుత పాలన అందిస్తున్నామని అన్నారు. ఇందిరా పార్కు వద్ద ధర్నా చేసుకోనే అవకాశం ఇచ్చామని, కాళేశ్వరం సందర్శనకు వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఎలాంటి ఆటంకం కలిగించలేదని అన్నారు. వీటికి ఆకర్షితులై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతున్నారని చెప్పారు.ఇప్పుడు తమ పార్టీలో చేరుతున్న వారిపై బురద చల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు ఆంధ్ర ప్రాంతం వారిని రెచ్చగొట్టేలా ఉన్నాయని, ఆంధ్రోళ్లపై ఆయన మాట్లడిన వీడియోను కేటీఆర్ కు పంపుతానని పొన్నం చెప్పారు. పాడి కౌశిక్ రెడ్డి చీర, గాజులు పంపి అవమానించారని అన్నారు. కేసీఆర్ కూడా ఆంధ్రా ప్రాంతం వారికి వ్యతిరేకంగా మాట్లాడారని అన్నారు. 'మాది బిర్యానీ.. మీది పెండ అని అనలేదా... ' అంటూ గుర్తు చేశారు. కలహాలు సృష్టించి హైదరాబాద్ ఇమేజ్ ను దెబ్బతీస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజాప్రతినిధుల ఇండ్లపై దాడులు మంచి సంస్కృతి కాదని అన్నారు. కాంగ్రెస్ టాలెంటెడ్ పార్టీ అని, ఎవరూ చెప్పాల్సిన అవరం లేదని అన్నారు.

పదేండ్లు పాలించిన వాళ్లు పది నెలలు కూడా ఓపిక పట్టడం లేదని, దానినే అసహనం అంటారని అన్నారు. సమావేశంలో సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆ పనులు పూర్తి చేస్తే కేసీఆర్‌కు పేరొస్తుందని భయపడుతున్నారా?

నాగర్ కర్నూలు : (అక్షరంన్యూస్)

కేవలం 10 శాతం పనులు మాత్రమే మిగిలి ఉన్న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రేవంత్‌రెడ్డి సర్కారు ఎందుకు పూర్తి చేయడం లేదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు.ఆ పనులు పూర్తి చేస్తే కేసీఆర్‌కు పేరు వస్తుందని భయపడుతున్నారా అంటూ ఎద్దేవా చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా నేరెళ్లపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడారు.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద నార్లాపూర్ నుంచి ఉదండపూర్ వరకు దాదాపుగా అన్ని జలాశయాల నిర్మాణం పూర్తి అయిందని, కాల్వలు తవ్వి నీరందిస్తే పాలమూరు పచ్చపడుతుందన్నారు. గతంలో భారాస ప్రభుత్వం పిలిచిన కాల్వల టెండర్లను, అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ రద్దు చేసిందని గుర్తు చేశారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని కాంగ్రెస్ సర్కారు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.మేడిగడ్డకు వెళ్లినట్లుగానే .. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని సందర్శిస్తామని, పూర్తి అయిన ప్రతీ జలాశయాన్ని ప్రజలకు చూపిస్తామని స్పష్టం చేశారు. భారాస సర్కారు హయాంలో నిరుపేదలకు రెండు పడక గదుల ఇళ్లు ఇస్తే.. కాంగ్రెస్ సర్కారు కూల్చి వేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని 523 సర్వే నెంబర్‌లో 75 మంది దివ్యాంగుల ఇళ్లను అధికారులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేయడాన్ని ఖండించారు. పేదల ఇళ్లను కూల్చడానికేనా... రేవంత్‌రెడ్డి సీఎం అయ్యారంటూ నిలదీశారు. ఇళ్లు కోల్పోయిన బాధితులందరికీ తక్షణమే రెండు పడక గదుల ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అక్రమంగా ఇళ్లు కూల్చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు.

## సివిల్ సప్లై అప్పు రూ.54 వేల కోట్లు

తప్పుడు విధానాలను కొనసాగిస్తున్నందు వల్లే ఈ అప్పు

-ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

హైదరాబాద్: (అక్షరంన్యూస్)




రాష్ట్రంలో పౌర సరఫరాల శాఖ రూ.54 వేల కోట్ల అప్పుల్లో ఉందని, ఐదేండ్లు పూర్తి అయ్యేలోపు అది లక్ష కోట్లకు చేరుకుంటుందని ఆదిలాబాద్?ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు.గత ప్రభుత్వ తప్పుడు విధానాలను ఇప్పుడు కొనసాగిస్తున్నందు వల్లే ఈపరిస్థితి తలెత్తిందన్నారు. పౌరహక్కుల నేతల అరెస్ట్.. సివిల్ సప్లై శాఖలో జరుగుతున్న తతంగంపై న్యాయ పోరాటం చేస్తామన్నారు. నాంపల్లిలోని బీజేపీ స్టేట్?ఆఫీసులో ఆయన మీడియాతో మాట్లాడుతూ 'ధాన్యం కొనుగోలులో టెండర్లు దక్కించుకున్న ఐదుగురు బిడ్డర్లు వల్ల అవినీతి జరుగుతోంది. బిడ్డర్లు, మిల్లర్ల మధ్య కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయి. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే వేల కోట్ల అప్పులకు వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి వస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలుపై సీబీఐ విచారణ చేయించాలి. ఈ అంశంపై త్వరలోనే గవర్నర్ ను కలిసి వినతిపత్రం అందజేస్తం'అని తెలిపారు.

## యుద్ధ ప్రాతిపదికన కాల్వలు పునరుద్ధరించాలి

వరదలతో రూ. 10,300 నష్టం వాటిల్లింది ఇండ్లు కోల్పోయిన వారికి నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్లు

సాయం కోసం ప్రధాని, కేంద్ర హోం మంత్రిని కలుస్తా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం:-(అక్షరంన్యూస్)



జిల్లాలోని పాలేరు ఎడమ కాల్వకు పడిన గండి పనులను 24 గంటలూ కొనసాగేలా చేసి నాలుగురోజుల్లో పంటలకు నీళ్లు వదలాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. పాలేరు నియోజకవర్గంలో ఇవాళ ఆయన పర్యటించారు. ముందుగా కూసుమంచి మండలం హట్యాతండా వద్ద పాలేరు ఎడమ కాల్వకు గండి పడిన ప్రదేశాన్ని పరిశీలించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 6 వరకు రాష్ట్రంలో కురిసిన అతి భారీ వర్షాలు, వరదలతో దాదాపు 10 వేల 300 కోట్లకు పైగా నష్టం వాటిల్లింది. ఇండ్లు కోల్పోయిన వారికి నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్లను కట్టిస్తాం. వరద సాయం కోసం వారంలోగా ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలుస్తానన్నారు. గండి పూడిక వివరాలు, తాత్కాలికంగా చేపడుతున్న పనులపై ఆరా తీశారు. కాల్వ శాశ్వత పునరుద్ధరణ పనులను కూడా సమాంతరంగా నిర్వహించాలని సూచించారు. గంటల వ్యవధిలో 37 నుండి 38 సెం.మీ. మేర కుంభవృష్టి వర్షం పడింది. ఇండ్లు, పశువులు, పంట పొలాలు, రోడ్లు, బ్రిడ్జి కొట్టుకుపోయి పెద్ద ఎత్తున నష్టపోయాం అన్నారు. వరద సాయం కోసం వారంలో కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలుస్తానని చెప్పారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ. 10 వేలు నష్టపరిహారం అందిస్తాం. ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్ల కింద 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తామన్నారు. అనంతరం కూసుమంచి మండలం మల్లాయిగూడెం, కట్టు కాచారం, తిరుమలాయపాలెం మండలం రావిచెట్టు తండ వద్ద దెబ్బతిన్న రోడ్లు, బ్రిడ్జి, విద్యుత్ స్తంభాలు పరిశీలించి వాటి పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.

# సక్సెస్ లేకున్నా..

## గ్లామర్‌లో ఈ బ్యూటీ హిట్టు

ఎప్పటికప్పుడు ఫ్యాన్ ఫాలోవర్స్ సంఖ్యను కూడా పెంచుకుంటున్న బ్యూటీలలో ప్రగ్యా జైస్వాల్ టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. సినిమా ప్రపంచంలో సక్సెస్ తో సంబంధం లేకుండా కొంతమంది హీరోయిన్స్ క్రేజ్ అందుకుంటున్న విధానం ఆశ్చర్యాన్ని కలిగిస్తూ ఉంటుంది. సోషల్ మీడియా ప్రపంచంలో వారి అందంతో ప్రత్యేకమైన క్రేజ్ అందుకుంటూ ముందుకు సాగిపోతున్నారు. ఎప్పటికప్పుడు ఫ్యాన్ ఫాలోవర్స్ సంఖ్యను కూడా పెంచుకుంటున్న బ్యూటీలలో ప్రగ్యా జైస్వాల్ టాప్



లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. ఈ బ్యూటీ ఎలాంటి ఫోటో షేర్ చేసిన కూడా అందులో తన గ్లామర్ తో స్పెషల్ అట్రాక్షన్ గా నిలుస్తూ ఉంటుంది. ఇక ఇప్పటికే చాలాసార్లు బికినీలో దర్శనం ఇచ్చిన అమ్మడు మరోసారి స్టన్ అయ్యేలా దర్శనమిచ్చింది. సముద్ర తీరంలో అలా చిన్న షిప్ లో అమ్మడు కలర్ఫుల్ బికినీలో కనిపించిన విధానం కుర్రాళ్ళ మనసును దోచేసింది. గ్లామర్ లో ఈ బ్యూటీ సూపర్ హిట్ అంటూ పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. ఇక ప్రగ్యా సినిమా కెరియర్ అయితే మొదట నుంచి కూడా కాస్త కష్టంగానే కొనసాగుతూ ఉంది. మొదట ఈ బ్యూటీ కొన్ని చిన్న సినిమాల్లో నటించి ఆ తర్వాత కంచె సినిమాతో నటిగా మంచి గుర్తింపున అందుకుంది. అందులో ఆమె గ్లామర్ హడావిడి ఎక్కువగా ఏమీ చేయలేదు. కేవలం తన పర్ఫామెన్స్ తోనే మంచి గుర్తింపును సొంతం చేసుకుంది. అలాగే పలు అవార్డులు కూడా వచ్చాయి. ఆ తర్వాత అమ్మడికి తిరిగి ఉండదు అని అందరూ అనుకున్నారు. కానీ ఆమెకు అదృష్టం కలిసి రావడం లేదు. మంచి నటన గ్లామర్ ఉన్నప్పటికీ కూడా రేంజ్ ను పెంచే స్థాయిలో అయితే పెద్ద సినిమాలు పడటం లేదు. సౌండ్ మాములుగా లేదు ఆ మధ్య బాలకృష్ణ అఖండ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకున్నప్పటికీ పెద్దగా కెరీర్ పై ప్రభావం చూపలేదు. ఇక తర్వాత మోహన్ బాబు సన్నాఫ్ ఇండియా ఏ స్థాయిలో ఫలితాన్ని అందుకుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అనంతరం అమ్మడికి పెద్దగా అవకాశాలు ఏమీ రాలేదు. మరి తన గ్లామర్ తో అమ్మడు రాబోయే రోజుల్లో ఎలాంటి అవకాశాలు అందుకుంటుందో చూడాలి.

# విశ్వక్ సేన్‌కు తారక్ ఝలక్



సినిమా ఇండస్ట్రీలో కొంతమంది యువ హీరోలు మిగతా హీరోలతో కూడా చాలా క్లోజ్ గా ఉంటారు సినిమా ఇండస్ట్రీలో కొంతమంది యువ హీరోలు మిగతా హీరోలతో కూడా చాలా క్లోజ్ గా ఉంటారు. ఇక మరికొందరు ఫ్యాన్ బాయ్ మూమెంట్స్ కూడా షేర్ చేసుకుంటూ ఉంటారు. టాలెంటెడ్ యువ హీరో విశ్వక్ సేన్ నందమూరి హీరో జూనియర్ ఎన్టీఆర్ కు అభిమాని అని అందరికీ తెలిసిన విషయమే. విశ్వక్ సినిమా ఏది రిలీజ్ అయిన కూడా ఎన్టీఆర్ ఫ్యాన్స్ నుంచి కూడా పాజిటివ్ రియాక్షన్స్ వస్తూ ఉంటాయి. గతంలోనే చాలాసార్లు ఎన్టీఆర్ కు తాను వీర అభిమానిని అంటూ విశ్వక్ సేన్ తెలియజేశాడు. ఇక రీసెంట్ గా విశ్వక్ గామి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. సినిమాకు మంచి టాక్ వచ్చిన విషయం తెలిసిందే. ఇక మంచు మనోజ్ ఉస్తాద్ షోలో పాల్గొన్న విశ్వక్ ఎవరికి తెలియని ఒక విషయాన్ని తెలియజేశాడు. అంతేకాకుండా అతనితో జూనియర్ ఎన్టీఆర్ కు ఉన్న బాండింగ్ గురించి కూడా అర్థమయ్యేలా చెప్పడం విశేషం. సినిమా ఇండస్ట్రీలో ఏ సెలబ్రెటీ తో పార్టీని బాగా ఎంజాయ్ చేశారని మనోజా అడిగాడు. ఇక విశ్వక్ సమాధానం ఇస్తూ.. ఒకరోజు జూనియర్ ఎన్టీఆర్ అన్నతో ఫార్మ్ హౌస్ పార్టీలో పాల్గొన్నాను. అయితే మరుసటి రోజు ఉదయమే నాకు షూటింగ్ ఉంది అని బయలుదేరడానికి లేచాను. కానీ ఎన్టీఆర్ మాత్రం కాస్త గర్జిస్తూ.. బైటో.. అసలు నాట్ అలౌడ్ అంటూ కూర్చోబెట్టారు. అది నాకు చాలా మెమొరబుల్ పార్టీ అని విశ్వక్ సేన్ తెలియజేశాడు. ఈ యువ హీరో ఆ విషయాన్ని ఎంతో సరదాగా నవ్వుతూ చెప్పడంతో వారి మధ్యలో ఉన్న అనుబంధం ఎంత స్ట్రాంగ్ గా ఉందో చెప్పవచ్చు. అలాగే విశ్వక్ కు గతంలో బాలకృష్ణ సినిమాలో ఒక కీలకమైన రోల్ చేసే అవకాశం వచ్చినా చేయలేదు. ఎందుకంటే తనకు బాలయ్య గారు అంటే చాలా ఇష్టం అని మొదటిసారి ఆయనతో కలిసి నటిస్తే ఇంకాస్త ఎక్కువ టైమింగ్ ఉన్న రోల్ చేయాలని ఉన్నట్లుగా విశ్వక్ తెలిపాడు. ఇక విశ్వక్ ఇటీవల వచ్చిన గామి సినిమాతో విమర్శకుల ప్రశంసలు అందుకున్నాడు. ఈ సినిమాకు మొదటి రోజే సాలిడ్ బాక్స్ ఆఫీస్ కలెక్షన్స్ వచ్చాయి. ఇక వీకెండ్ లోనే దాదాపు పెట్టిన పెట్టుబడి వెనక్కి తెచ్చిన గామి వీకెండ్ తర్వాత మరింత లాభాలను అందిస్తోంది. ఇక లైనప్ లో ఈ టాలెంటెడ్ హీరోకు మరిన్ని క్రేజీ ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. ముఖ్యంగా నెక్ట్ అతను గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి అనే సినిమాతో రాబోతున్నాడు. ఆ సినిమా కూడా సాంగ్స్ తో టీజర్ తో పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ చేసుకుంది.

# పాండ్యా కొత్త గాళ్‌ఫ్రెండ్ బ్యాక్‌గ్రౌండ్



టీమిండియా క్రికెటర్ హార్దిక్ పాండ్యా బ్రిటీష్ గాయని జాస్మిన్ వాలియాతో డేటింగ్ లో ఉన్నాడంటూ ప్రచారం సాగుతున్న సంగతి తెలిసిందే %దీఎ: టీమిండియా క్రికెటర్ హార్దిక్ పాండ్యా బ్రిటీష్ గాయని జాస్మిన్ వాలియాతో డేటింగ్ లో ఉన్నాడంటూ ప్రచారం సాగుతున్న సంగతి తెలిసిందే. అయితే భార్య నటాషా స్టాంకోవిక్ నుంచి విడిపోయేంతగా ఈ అమ్మడిలో ఏం ఉంది? అంటూ అభిమానులు ఆరాలు తీస్తున్నారు. అయితే జాస్మిన్ బ్యాక్ గ్రౌండ్ గురించి వింటుంటే షాక్ తినకుండా ఉండలేరు ఎవరైనా! జాస్మిన్ వాలియా బ్రిటన్‌లో సుప్రసిద్ధ గాయని. సంగీత పరిశ్రమలో సోషల్ మీడియాలో వేవ్స్ సృష్టిస్తోంది సదరు గాయని. జాస్మిన్ కేవలం గాయని మాత్రమే కాదు.. టెలివిజన్ పర్సనాలిటీ కూడా. జాస్మిన్ – హార్దిక్ తమ సోషల్ మీడియా ఇంటరాక్షన్‌లతో డేటింగ్ పుకార్లకు ఆజ్యం పోస్తున్నారు. గ్రీస్‌లో కలిసి విహారయాత్రకు వెళ్లారని రెడ్డిటర్లు చెబుతున్నారు. %ూశ్రీంశీ =ఝుం% – నటవారసులతో సినిమా బిజినెస్ బిగ్ రిస్క్ ఇంగ్లండ్‌లోని ఎసెక్స్‌లో భారతీయ సంతతికి చెందిన తల్లిదండ్రులకు జన్మించిన జాస్మిన్ బ్రిటీష్ రియాలిటీ టీవీ సిరీస్, ది ఓన్లీ వే ఈజ్ ఎసెక్స్ లో పాల్గొన్న తర్వాత ప్రజల్లో విపరీతమైన ఫాలోయింగ్ సంపాదించింది. 2010లో షోలో ఎక్స్‌ట్రాగా ప్రారంభించింది.. కానీ వేగంగా తనదైన ముద్ర వేసింది. 2012 నాటికి పూర్తి తారాగణం లో సభ్యురాలిగా స్థానం సంపాదించుకుంది. పాపులర్ రియాలిటీ షోలో ఈ ఎక్స్‌పోజర్ వినోద పరిశ్రమలో తన గుర్తింపును పెంచుకోవడంలో తనకు సహాయపడింది. సృజనాత్మక మార్గాల్లో ఎదిగేందుకు జాస్మిన్‌కి అవకాశం దక్కింది. ముఖ్యంగా సంగీత ప్రపంచంలో ఈ భామకు అసాధారణ గుర్తింపు దక్కడానికి కారణమైంది. – మూవీ రివ్యూ : మిస్టర్ బచ్చన్ 2014లో జాస్మిన్ తన యూట్యూబ్ ఛానెల్‌ని ప్రారంభించింది. ఈ వేదికపై జాక్ నైట్, ఇంటెన్స్‌-టి, ఒల్లీ గ్రీన్ మ్యూజిక్ వంటి కళాకారులతో కలిసి పాపులర్ పాటలను కవర్ చేస్తూ గాయనిగా ప్రతిభను ప్రదర్శించింది. 2017లో జాక్ నైట్‌తో కలిసి ఆమె ప్రదర్శించిన సింగిల్ 'బామ్ డిగ్గీ' విడుదలతో గొప్ప పురోగతిని సాధించింది. 2018లో బాలీవుడ్ చిత్రం 'సోను కే టిటు కి స్వీటీ' కోసం జాక్ నైట్ దీనిని 'బోమ్ డిగ్గీ డిగ్గీ'గా రీమేక్ చేసినప్పుడు ఈ పాటకు ప్రజాదరణ మరింత పెరిగింది. 2022 మ్యూజిక్ వీడియో 'నైట్స్ ఎన్ ఫైట్స్'లో బిగ్ బాస్ 13 ఫైనలిస్ట్ అసిమ్ రియాజ్‌తో కలిసి పనిచేసింది. వారి ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీకి మంచి ఆదరణ లభించింది. టైమ్స్ స్క్వేర్ బిల్‌బోర్డ్‌లోని ఫీచర్ వీడియోతో జాస్మిన్ అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించింది. పెద్ద డైరెక్టర్స్ తో పెట్టుకుంటే ప్రొడ్యూసర్ పరిస్థితి ఏంటి ? సోషల్ మీడియాల్లో జాస్మిన్ కి భారీ అనుచరులున్నారు. 6.4 లక్షల మంది ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్లు , దాదాపు 5.7 లక్షల యూట్యూబ్ సబ్‌స్క్రైబర్‌లతో జాస్మిన్ తన అద్భుతమైన సంగీతం, బోల్డ్ ఫ్యాషన్ స్టేట్‌మెంట్‌లు , హాట్ బికినీ షోలతో హీటెక్కిస్తోంది. జాస్మిన్ శైలి, ఆన్‌లైన్ ఉనికి అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభావశీలురలో ఒకరిగా తన హోదాను పటిష్టం చేసింది. హార్దిక్ పాండ్యాతో ఎఫైర్ పుకార్ ఇప్పుడు మరింతగా పాపులర్ చేస్తోంది. కెరీర్ జర్నీతో పాటు వ్యక్తిగత వ్యవహారాల కారణంగాను జాస్మిన్ పాపులరవుతోంది. ఇదిలా ఉంటే, హార్దిక్ పాండ్యా తన భార్య నటాసా స్టాంకోవిక్ విడిపోతున్నట్టు ప్రకటించిన తర్వాత జాస్మిన్ పేరు మరింతగా మార్మోగుతోంది. పాండ్యా సింగిల్ స్టాటస్ పై ఇప్పుడు అనుమానాలు రేకెత్తాయి. పాండ్యా తనను చీట్ చేసాడు అనే అర్థం వచ్చేలా నటాషా తన సోషల్ మీడియాల్లో చీటింగ్ వార్తలకు లైక్ లు కొట్టడం చర్చనీయాంశమైంది. పాండ్యాతో జాస్మిన్ స్నేహం గురించి ఇప్పుడు ఆసక్తికర చర్చ సాగుతోంది.

# సీతమ్మ మెరుపులు కుర్రాళ్ల మురిపాలు!



గుండెల్లో అలజడి రేపుతుంది. మృణల్ న్యూ ఫోటో ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది. నాలో అలజడి రేపింది నీ చిరునవ్వు.. నా కన్నులోనా నీరూపం.. నాకన్నా ఎంతో అపురూపం అనిపించే చిన్నారి.. అ అనుభవమే నాకు తొలిసారి అంటూ ఓ పాట అందుకో వాల్సిందే ఈ ఫోటో చూసిన తర్వాత. అవును మృణాల్ ఠాకూర్ అలియాస్ సీతమ్మ ఇక్కడ అంత అందంగా అనిపిస్తుంది. గుండెల్లో అలజడి రేపుతుంది. మృణల్ న్యూ ఫోటో ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది. అందులో అమ్మడు అందమైన ముఖమే హైలైట్ అవుతుంది. రంగు ఛామన ఛాయ అయినా ఆ బ్యూటీ సంథింగ్ స్పెషల్ ఉందనిపించలే! అమ్మడి అందమంతా ఆ కళ్లలోనే దాగి ఉందనిపిస్తుంది. ఎత్తైన కనుబొమ్మలు... ఆ కళ్లకు అద్దిన ఐటెక్స్.. దొండ పండు లాంటి పెదాలు ఆద్యంతం అమ్మడివైపు అలా ఆకర్షిస్తున్నాయి. మొత్తంగా సొగసరి మ్యాకప్ అయిన విధానం...ఎంపిక చేసుకున్న యాక్సరసీస్ ..స్కిన్ టోన్ ప్రతీది మృణాల్ ని మరింత అందంగా తీర్చిదిద్దాయి. సౌండ్ మాములుగా లేదు ఈ ఫోటోని ఉద్దేశించి అమ్మడు ఓ పోస్ట్ కూడా చేసిందండోయ్. మీ హృదయం మెరిసిపోనివ్వండి ఓ క్యాప్షన్ ఇచ్చింది. అక్కడలా అమ్మడు అందంతా మెరిపిస్తుంటే...దాన్ని చూసి కుర్రాళ్లలో మురిసిపోవాలి అన్న మాట. ఇప్పటివరకూ మృణాల్ నుంచి ఎన్నో ఫోటోలు ఇన్ స్టాలో వైరల్ అయ్యాయి. కానీ వాటన్నిటికి భిన్నంగా ఈ కొత్త ఫోటో యూత్ ని ఆకర్షిస్తుంది. ప్రిన్సెస్ అందాన్ని ఓ రేంజ్ లో పొగిడేస్తూ కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. ఇక అమ్మడి కెరీర్ గురించి చెప్పాల్సిన పనిలేదు. సీతారామం తర్వాత ఇటీవలే హాయ్ నాన్నతో మరో హిట్ అందుకుంది. మరో విజయం కూడా ఖాతాలో చేరితో హ్యాట్రిక్ అవుతుంది. ప్రస్తుతం విజయ్ దేవరకొండతో ఫ్యామిలీ స్టార్ లోనూ నటిస్తోంది. కొన్ని కొత్త ఛాన్సులు క్యూలో ఉన్నాయి. బాలీవుడ్ లోనూ బిజీగా ఉంది. యంగ్ హీరోలతో పాటు సీనియర్ హీరోలకు జోడీగానూ అవకాశాలు వస్తున్నాయి.

# శోభిత మనసు చంపుకుని నటిస్తుందా?



తెలుగు అమ్మాయిలకు హీరోయిన్స్ గా అవకాశాలు రావడమే గగనం గా మారిన ఈ సమయంలో శోభిత దూళిపాళ బాలీవుడ్ తో పాటు టాలీవుడ్, కోలీవుడ్ లో కూడా సినిమాలు చేస్తూ దూసుకు పోతుంది. శోభిత నిజంగానే తెలుగు అమ్మాయా అనే అనుమానం చాలా మందికి కలుగుతుంది. తాజాగా మరో భారీ హిందీ చిత్రంలో శోభిత ఛాన్స్ దక్కించుకున్నట్లుగా సమాచారం అందుతోంది. శోభిత తాజాగా ఒక చిట్ చాట్ లో తన మనసులోని విషయాలను చెప్పేసింది. కెరీర్ పరంగా సంతృప్తిగా ఉన్నారా అంటే.. మనసుకు నచ్చిన పాత్రల్లో నటించే అవకాశాలు రాకున్నా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నాను అన్నట్లుగా చెప్పుకొచ్చింది. ఆమె సమాధానంతో కెరీర్ లో ఏదో అసంతృప్తి ఆమెకు ఉన్నదా అన్నట్లుగా కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జూ. ఐశ్వర్యరాయ్ ఎప్పుడు కూడా బిజీగా ఉండాలి, వరుసగా సినిమాలు చేయాలని నేను అనుకోవడం లేదు. వచ్చిన ప్రతి ఒక్క పాత్రను, సినిమాను చేయాలని నేను ఎప్పుడు కూడా కోరుకోను. కోరుకున్న ఆఫర్లు దక్కితే నేను ఎప్పుడు కూడా కరణ్ జోహార్, ఫరాఖాన్ వంటి స్టార్స్ సినిమా ల్లోనే నటించాలని కోరుకునేదాన్ని అన్నట్లుగా పేర్కొంది. చాలా సినిమా ల్లో పాత్రలను శోభిత మనసు చంపుకుని నటిస్తుందేమో అన్నట్లుగా ఆమె వ్యాఖ్యలు ఉన్నాయని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మనసుకు నచ్చే పాత్రలు రావడం లేదని ఆమె చెప్పకనే చెప్పింది. అలాంటి పాత్రల్లో నటించడం ద్వారా మనసు చంపుకున్నట్లే అవుతుంది కదా అన్నట్లుగా కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఎంపీ రఘురాం రెడ్డి చొరవతో రోడ్డు మరమ్మతు పనులు..



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 14 (అక్షరంన్యూస్):** **ఖమ్మం:** ఇటీవల భారీ వర్షాలకు మున్నేరు ఉప్పొంగి.... నగరంలోని 29వ డివిజన్ సుందరయ్య నగర్ లైన్ ప్రాంతంలో రోడ్డు దెబ్బతినగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చొరవతో మరమ్మతు పనులు ప్రారంభమయ్యాయి. గతంలో వరద బాధితులను కలిసేందుకు ఎంపీ వెళ్ళినప్పుడు స్వయంగా పరిశీలించారు. సంబంధింత అధికారులతో మాట్లాడి.. ఇక్కడి ప్రజల సౌకర్యార్థం పనులు చేపట్టాలని ఆదేశించారు. దీంతో అక్కడ రోడ్డు చదును, మరమ్మతు పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఎంపీ చొరవ పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ.. ఈ స్టందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామపంచాయతీ కార్యదర్శుల జిల్లా అధ్యక్షుడిగా అజయ్



**కరీంనగర్/చిగురుమామిడి/సెప్టెంబరు 14 (అక్షరం న్యూస్):** చిగురుమామిడి మండలంలోని రేకొండ గ్రామ పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న గోదారి అజయ్ తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. శుక్రవారం కరీంనగర్ టీఎన్జీవో భవన్లో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంఘం లక్ష్మీనారాయణ అధ్యక్షతన సమావేశంలో ఏర్పాటు చేసి ఎన్నికలను నిర్వహించారు. ఎలక్షన్ అధికారిగా ఎంపీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఎంపీవోలు ఎన్నికలను పర్యవేక్షించారు. ఈ ఎన్నికలలో జిల్లా అధ్యక్షులుగా గోదారి అజయ్ కుమార్, కార్యదర్శిగా భూక్య రమేష్, అసోసియేట్ ప్రెసిడెంట్ సుస్మిత రెడ్డి, ట్రెజరీ అబ్దుల్ వహీజ్, ఉపాధ్యక్షులుగా పవన్ సాయి, మధుమిత రెడ్డి, వెంకటేష్, జాయింట్ సెక్రటరీగా రాకేష్, చవన్ లాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మీసా మల్లికార్జున్ ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కార్యవర్గానికి, ఎన్నికలకు సహకరించిన పంచాయతీ కార్యదర్శులకు అజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి, సంఘం అభివృద్ధికి పాటుపడతానని పేర్కొన్నారు.

## సీతారాం ఏచూరి మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటు...



**మహబూబాబాద్ /గార్ల /సెప్టెంబర్ 14/అక్షరం న్యూస్:** అనారోగ్యంతో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటని సిపిఐ సీనియర్ నాయకులు, స్వాతంత్ర్య పోరాట యోధుడు తోడేటి కొమురయ్య అన్నారు. అనారోగ్యంతో మరణించిన సీతారాం ఏచూరి చిత్ర పటానికి వృద్ధాప్యంతో కదల లేని స్థితిలో ఉన్న కొమురయ్య గార్ల మండల కేంద్రంలోని తన స్వగృహంలో సీతారాం ఏచూరి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ, దేశ రక్షణ లో, వామపక్ష భావజాలం వ్యాప్తింప జేయడంలోను,ప్రజా ఉద్యమాలు నిర్వహించి చట్టసభల్లో ప్రజాగొంతుకగా నిలిచిన మహనీయులు ఏచూరి అని అన్నారు. విద్యార్థి దశలోనే వామపక్ష భావజాలం తో రాజకీయాలలో ప్రవేశించి తుదిశ్వాస వరకూ నమ్మిన సిద్ధాంతం కొరకు అహర్నిశలు శ్రమించిన అలుపెరుగని పోరాట యోధుడు సీతారాం ఏచూరి అని ఏచూరి సేవలను కొనియాడారు. సీతారాం ఏచూరి కుటుంబ సభ్యులకు సంతాప, సానుభూతిని తెలిపారు.

## వాకదాని సాయి యాదవ్‌ని అభినందించిన పొంగులేటి..



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 14 (అక్షరంన్యూస్):** ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వాకదాని కన్నయ్య తనయుడు సాయి కృష్ణ యాదవ్ గత కొన్ని రోజుల క్రితం నేపాల్ లో జరిగిన ఇంటర్నేషనల్ కబడ్డీ పోటీలలో గెలుపొంది సిల్వర్ మెడల్ పతాకాన్ని అందుకున్నారు.. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో కలిసి పూల బొకే ఇచ్చి అభినందించి ఇంకా గొప్ప గొప్ప స్థాయి పోటీలలో పాల్గొని జిల్లా కి రాష్ట్రానికి మంచి పేరు తేవాలని అన్నారు.ముదిగొండ మండల పొంగులేటి క్యాంప్ ఇన్చార్జి దేవరపల్లి అనంతరెడ్డిగారు, న్యూ లక్ష్మీపురం గ్రామ మాజీ సర్పంచ్ వాకదాని కన్నయ్య,మండల సేవాదల్ మాజీ అధ్యక్షులు ఊరుకొండ రాజు,నాయకులు ఖాసీం బాబు,బసవయ్య, ప్రశాంత్ , నరసింహారావు,తదితరులు ఉన్నారు.

## గణేష్ నిమజ్జనోత్సవానికి పకడ్బందీ చర్యలు

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజా ఐపిఎస్**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 14/ అక్షరం న్యూస్ :** గణేశ్ నవరాత్రులు ముగించుకొని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి సౌకర్యాలు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ తెలియజేసారు. ఈ రోజు నిమజ్జనం జరిగే ప్రదేశాలను జిల్లా ఎస్పీ సందర్శించారు. నిమజ్జన సమయంలో ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారి సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలు మరియు నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేయనున్నామని తెలిపారు.నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు. ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసు వారి సూచనలను పాటించాలని కోరారు. చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో,శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.జిల్లాలో మొత్తం 1537 విగ్రహాలతో పాటు,రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి కూడా ఎక్కువ మొత్తంలో భద్రాచలానికి నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఇలాంటి సౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాదామైనదని తెలియజేసారు.

## క్రైస్తవ సమాజ సంక్షేమమే లక్ష్యం...

**- ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్**



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 14 ( అక్షరంన్యూస్ ):** రాష్ట్రంలో క్రైస్తవ సమాజ సంక్షేమమే లక్ష్యముగా అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ(ఏఐసీసీ)పనిచేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్ అన్నారు. పట్టణ కేంద్రం నందు నారాయణపురంలో ఏసుక్రీస్తు ప్రార్ధన మందిరములో ఏర్పాటుచేసిన సేవకుల సమావేశం సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ మన్నేపల్లి కెనడిరాజు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాసి బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ దీపక్ జాన్ ను నియమించటం పట్ల ప్రభుత్వమునకు కృతజ్ఞతలు తెలియజేశారు. క్రైస్తవ పిల్లలకు ఉన్నతమైన చదువులు చదువుకోవడానికి మైనారిటీ స్కూల్స్ ఏర్పాటు చేసి విద్యను అందించడం గొప్ప విషయమని కొనియాడారు. మందిర నిర్మాణాలు, ప్రహరీ గోడలకు మరమ్మత్తుల కోసం ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయడం పట్ల అవి అందేవిధముగా ఎఐసిసి కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం క్రైస్తవ సమాజం పట్ల ప్రత్యేకమైన దృష్టి పెట్టి పాస్టర్లకు గౌరవ వేతనం ప్రకటించాలని, కమ్యూనిటీ భవనం, స్మశాన వాటికలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నిక చేయబడిన మండల అధ్యక్ష కార్యదర్శులు పై నాయకుల ఆదేశానుసారంగా క్రైస్తవ ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు.

**నూతన మండల కమిటీ ఎన్నిక..**

మండల అధ్యక్షులుగా గద్వాల స్టీఫెన్, ఉపాధ్యక్షులు ఎం ఏసుదాస్, ప్రధాన కార్యదర్శి గరిదేపల్లి జాన్, కోశాధికారి జి సురేష్, జాయింట్ సెక్రెటరీ కె ప్రభుదాస్, కార్యవర్గ సభ్యులు కే ఏసురత్నం, ఎం మోషే, యల్ పీటర్ బాబు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏఐసిసి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ టి ఎబినేజర్ , మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు,మాజీ అధ్యక్షులు తేళ్లూరి సంజీవరావు, ఎం పరం జ్యోతి పలువురు దైవజనులు పాల్గొన్నారు.

## మణికొండ గణనాధున్ని దర్శించుకున్న బీఆర్ఎస్ నాయకుడు కార్తీక్‌రెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 14 / అక్షరం న్యూస్ :** గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని బి.ఆర్.ఎస్ పార్టీ యువ నాయకుడు కార్తీక్ రెడ్డి ఆకాంక్షించారు. మణికొండ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కార్తీక్ రెడ్డి శుక్రవారం సాయంత్రం 6 గంటలకు మొదలుకొని అర్ధరాత్రి వరకు నెక్నాంపూర్, పుప్పాలగూడ, మణికొండలోని అన్ని గణనాయక మండపాలను దర్శించడంతో పాటు పూజాదికాలు గావించి, బ్రహ్మోత్తముల ఆశీర్వాదములు గైకొని, ప్రజలందరూ సుఖ శాంతులతో విరాజిల్లాలని, తమ కుటుంబం కూడా ఆరోగ్యంగా ఉండాలని ఆ దేవదేవుని ప్రార్థించారు. ఈకార్యక్రమంలో మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ళ ధనరాజ్, పట్లోళ్ల రూపా రెడ్డి, కౌన్సిలర్లు వసంత్ రావు, నవీన్ కుమార్, తెలంగాణ రాష్ట్ర నాయకురాలు కీర్తీ లతా, బి.ఉపేంద్రనాధ్ రెడ్డి, షైక్ ఆరిఫ్, సంగం శ్రీకాంత్, జీ.నరేందర్, గౌడ్, విజయ లక్ష్మి, రాజేంద్ర ప్రసాద్, యువనాయకులు, మహిళా నాయకురాలు, అశేష భక్తజనులు పాల్గొని ఆధ్యాత్మికతను పెంపొందించారు.

## వరద ముంపు ప్రాంతాల జర్నలిస్టులకు ఐఎంఏ చేయూత...

- జర్నలిస్టులకు నిత్యవసర సరుకులు పంపిణీ...
- జర్నలిస్టుల కష్టసుఖాల్లో పాలు పంచుకోవడం సంతృప్తికరం..
- ఐఎంఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కంభంపాటి నారాయణరావు, జగదీష్ బాబు



**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 14 (అక్షరంన్యూస్):** మున్నేరు వరద ఉధృతికి ప్రజలు నిరాశ్రయులై ఇబ్బందులు పడుతున్నప్పుడు జర్నలిస్టులు వారి కష్టాలను ప్రభుత్వానికి ప్రపంచానికి తెలియజేసి ఆదుకునే విధంగా కృషి చేస్తున్న కొందరు జర్నలిస్టులు కుటుంబాలు అదే మున్నేరు వరద ప్రభావానికి నిరాశ్రయులైన్నారు. జర్నలిస్టులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి వారి కష్టసుఖాల్లో పాలు పంచుకోవడం సంతృప్తికరంగా ఉందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు, డాక్టర్ కె. జగదీష్ బాబు లు అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని ఐఎంఏ హాల్ నందు శనివారం 30 మంది జర్నలిస్టులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు, డాక్టర్ కె. జగదీష్ బాబు, మాజీ అధ్యక్షులు డాక్టర్ భాగం కిషన్ రావు, సీనియర్ వైద్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, డాక్టర్ రవ్వా సుధీర్ లు మాట్లాడుతూ... అందరి సమస్యలను కష్టసుఖాలను ప్రభుత్వాలకు, ప్రపంచానికి తెలియజేసే జర్నలిస్టులు ఆపదలో ఉన్నప్పుడు సహాయం చేయటం సంతృప్తికరంగా ఉందన్నారు. అదేవిధంగా మున్నేరు వరద ఉధృతికి నిరాశ్రయులైన ప్రజలకు కూడా ఐఎంఏ ఆధ్వర్యంలో కస్నాతండా, బొక్కల గడ్డ, రాజీవ్ గృహకల్ప తదితర వరద ముంపు ప్రాంతాల్లో నిత్యవసర సరుకులు పంపిణీ చేసి తమవంతుగా సహాయం అందించమన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టెంజు జిల్లా అధ్యక్షులు సివిఆర్ శ్రీను, ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం, టీయూడబ్ల్యూజే (టిజెఎఫ్) ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ సెక్రటరీ కొరకొప్పుల రాంబాబు, సీనియర్ జర్నలిస్ట్ కట్టేకోల నరసయ్య, మందా మోహన్, శ్రీధర్, నాగేశ్వరరావు, సతీష్, బాబు, ఉమేష్, సాయి, విజయ్, సుధాకర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుచున్న "అవ్వకు అన్నం పెడదాం "కార్యక్రమం...



**ఖమ్మం /వైరా సెప్టెంబర్ 14 (అక్షరంన్యూస్):** వైరా మండలం, గన్నవరం గ్రామంలో బహుజన అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో గత 8 నెలలుగా అవ్వకు అన్నం పెడదాం కార్యక్రమం ద్వారా నిరుపేద వృద్దులకు, వితంతువులకు మధ్యాహ్నం భోజనాన్ని అందిస్తున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో బహుజన అభ్యుదయ సేవా సమితి అధ్యక్షురాలు ఆదూరి మణి మాట్లాడుతూ కొంతమంది దాతలు బియ్యం, కూరగాయలు, చికెన్, కిరాణా సరుకులు ఇవ్వడం వలన నిర్వహించగలుగుచున్నామని, వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిల్లుముంత వెంకటేశ్వరావు మాట్లాడుతూ. ఈ కార్యక్రమం ప్రతి వారం నిర్వహించడానికి ఎంతో కష్టపడవలసి ఉంటుందని అన్నారు కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హ్యూమన్ రైట్స్ సొసైటి రాష్ట్ర కోశాధికారి కువ్వారపు విజయరావు మాట్లాడుతూ ఒక పూట నాణ్యమైన భోజనం ఏర్పాటు చేయడానికి 4 వేలు ఖర్చు అవుచున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ సహకరిస్తే ప్రతి రోజూ వృద్దులకు భోజనం అందించడం కష్టమేమి కాదని, అందుకు దాతలు ముందుకు రావాలని పిలునిచ్చారు. బహుజన అభ్యుదయ సేవా సమితి, హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం మాట్లాడుతూ గన్నవరం గ్రామంలో ఉన్న యువకులు, రైతులు కూడా ముందుకు వచ్చి ఈ కార్యక్రమానికి సహకరించాలని కోరారు. గ్రామస్తులు తమ గ్రామంలో ఎవరైతే వృద్దులు భోజనానికి ఇబ్బంది పడుచున్నారో వారికి చేయూతగా నిలిచి ఎవరికీ తోచిన సహాయం వారు చేస్తే ఈ కార్యక్రమం విజయవంతంగా ముందుకు వెళ్ళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ జిల్లా జనరల్ సెక్రటరీ మోదుగు అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## అత్తాపూర్ డివిజన్ హైదర్గూడా లో గణనాథుని సన్నిధిలో అన్నదానం



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 14 / అక్షరం న్యూస్ :** అత్తాపూర్ బాబు జగ్జీవన్ రామ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథునికి ఎనిమిది రోజు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్ ఇన్స్పెక్టర్ కాస్ట్రో, అత్తాపూర్ సిఐ రామ్ రెడ్డి, ఎస్సై శ్రీనివాస్, రామేశ్వరరావు, బాలసుబ్రమణ్యం, బాలమురళీకృష్ణ, శ్రీకాంత్, సోమారం శ్రీనివాస్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

## అన్న దానం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆర్జేసి కృష్ణ...



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 14 (అక్షరంన్యూస్)?:** స్థానిక 46వ డివిజన్ లో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ఎస్.బి. ఐ.టి., ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ ప్రారంభించారు.అదేవిధంగా మండపం లో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుడు అందరి విఘ్నాలు తొలగించి కరుణా కటాక్షాలు కురిపిం చాలని,ప్రజలు అంతా సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని వినాయకుని కోరినట్లు తెలిపారు.ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్న కమిటీ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు తోట రామారావు ,కనకం భద్రయ్య, కమిటీ సభ్యులు అంజీ, కిషోర్ , అరవింద్, వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్లను కలిసిన జమాతే ఇస్లామీ హింద్ మహిళా విభాగం..








**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 14 (అక్షరంన్యూస్):** సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి 30వ తేదీ వరకు జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా " నైతికతే నిజమైన స్వేచ్ఛ " అంశంపై నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలలో భాగంగా శనివారం నాడు ( రెండో రోజు) కూడా మహిళా విభాగం ఆధ్వర్యంలో పట్టణంలో పలు ఆస్పత్రులను సందర్శించి డాక్టర్లకు నైతికతే నిజమైన స్వేచ్ఛ అంశంపై స్వచ్ఛ పేరుతో జరుగుతున్న మోసాల గురించి ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలను వారికి అందజేశారు. ఈ సందర్భంగా జమాతే ఇస్లామి హింద్ మహిళ విభాగం ఖిల్లా అధ్యక్షురాలు ఆస్ఫియా అంజుమ్ మాట్లాడుతూ మానవులలో నైతిక విలువలు పతనం కావడానికి భయభక్తులు లోపించడమే కారణమన్నారు. ప్రస్తుత సమాజం నైతిక సంక్షోభంలో చిక్కుకొని అశాంతి , ఆలజడు లకు గురవుతుందన్నారు .సమాజంలో మార్పు కోసం మన అందరం కృషి చేయాల్సిన అవశ్యకత ఎంతో ఉందని చెప్పారు .తాము నిర్వహించే కార్యక్రమంలో మీరు కూడా భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట జమాతే ఇస్లామీ హింద్ మహిళ విభాగం క్యాంపెయిన్ కన్వీనర్ హాజీర సదఫ్, సభ్యులు, నూరి హఫ్సఫైజా ఇరం తదితరులు పాల్గొన్నారు. జమాఅతే ఇస్లామీ హింద్ ఇంద్రనగర్ శాఖ అధ్యక్షురాలు హుసేన్ బీ. ఆధ్వర్యంలో స్కూళ్లను సందర్శించి ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలను అందించి క్యాంపెయిన్ యొక్క సందేశాన్ని ఇవ్వడం జరిగింది. స్కూల్ పిల్లలకు నైతిక విలువల బోధించాలని టీచర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు జహరా ఫాతిమా, మొమినా తదితరులు పాల్గొన్నారు.

## పువ్వాడ నాగేశ్వరావు 86వ జన్మదిన వేడుకలు ..







**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 14 (అక్షరంన్యూస్,): ఖమ్మం :** శనివారము మాజీ శాసన సభ్యులు , ప్రముఖ రాజకీయవేత్త , ఖమ్మం అభివృద్ధికి ఎంతో కృషి చేసిన పెద్దలు , రాజకీయ కురువృద్దులు శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు 86వ జన్మదినోత్సవవేడుకలను రోటరీ కమ్యూనిటీ సర్వీసెస్ సెంటర్ ఖమ్మం యందు ఘనంగా ఘనంగా జరుపుకున్నారు . వారు ప్రతి సంవత్సరము వారి జన్మదినోత్సవము నాడు వారి వయస్సునకు సమానముగా అంత మంది దివ్యాంగులకు ఉచితముగా కృత్రిమ పాదములను గత అనేక సంవత్సరములుగా బహుకరిస్తున్నారని పేర్కొన్నారు . అదే విధముగా ఈ సంవత్సరము కూడా వారు 86 వసంతములు పూర్తి చేసుకున్న శుభ సందర్భముగా 86 మంది పేద ప్రజలకు కృత్రిమ పాదములు ఉచితముగా బహుకరించుటకు గాను అందుకు సమానమైన మొత్తము రూ. 3,44,000/- (అక్షరాల మూడు లక్షల నలుబది నాలుగు వేల రూపాయలు ) చెక్కు ద్వారా ఈ సమావేశములో రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారికి అందించారు . ఈ జన్మదిన వేడుకలో వక్తలు వారి దాతృత్వాన్ని కొనియాడారు . వారు కుటుంబ సమేతముగా జన్మదినోత్సవ వేడుకలలో పాల్గొనినారు . మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయకుమార్ మాట్లాడుతూ ఇటీవల ఖమ్మం నగరములో సంభవించిన పెను వరదలలో సర్వస్వం కోల్పోయిన వరద బాధితులకు రోటరీ క్లబ్ వారు అందచేసిన సహాయ , సహకారములను కొనియాడినారు . ఈ కార్యక్రమములో మమతా ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రెటరీ శ్రీమతి పువ్వాడ జయశ్రీ , రోటరీ క్లబ్ మాజీ గవర్నర్ మల్లాది వాసుదేవ్ , డిప్యూటీ గవర్నర్ దొడ్డపనేని సాంబశివరావు , రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం అధ్యక్షులు నల్లమోతు రవీంద్రనాథ్ , కార్యదర్శి హరి శ్రీనివాస్ , వైస్ ప్రెసిడెంట్ వల్లభనేని రామారావు , అసిస్టెంట్ గవర్నర్ పలివెల భూషణ్ రావు , కోఆర్డినేటర్ పసుమర్తి రంగారావు , కాళ్ళ పాపారావు , మేకల బిక్షమయ్య , ఐ రామకృష్ణ , అయితం రవీంద్ర , పాలడుగు నాగేశ్వర రావు , బొడ్డు సుధాకర్ తదితరులు పాల్గొనినారు .

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609